REGD. NO. 40 A. | విడిప్రతి 13 నయాపైసలు | 12-4-57 శుక్రవారం

జమీన్ రైతు

సంపుటి 29 ‡ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 15

శ్రీ గోపాలరెడ్డిగారి కృషితో ఏకగ్రీవ ఎన్నిక

పాతఎత్తుగడలుమాని, అందరి సహకారానికి ప్రయత్నిస్తారా?

చంద్రమౌళి, లచ్చన్న, చెన్నా రెడ్డిగార్లను తీసుకుంటేనే మంత్రివర్గానికి స్థిరత్వం

అందరూ వూహించినట్లుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిపోయింది. ఆంధ్రప్రజలు ఎంతో సంతోషించవలసిన విషయమిది.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు పోటీలేకుండా నాయకుడుగా ఎన్నుకోబడ్డారు.

ఈ ఎన్నికలో విశేషం సంజీవరెడ్డిగారితో పోటీచేయగలరనుకుంటుండిన డాక్టర్ యం. చెన్నారెడ్డిగారు సంజీవరెడ్డిగారిపేరు ప్రతిపాదించడం.

ఆంధ్ర భావతరంగాలు
మా రాజకీయ పరిశీలకుడు

పోటీఎందుకులేకుండా పోయింది అనేదానికి కారణాలు చెప్పలేము. రాజాగారుచెప్పినట్లు ప్రజలు కోరుకున్నదానివల్ల మాత్రం పోటీ లేకుండా పోలేదు. అయిదు మాసాల వ్యవధిలో తిరుగా పోటీ అంటే ఎవ్వరికీ వుత్సాహంలేదు. గత పర్యాయం పోటీచేసిన గోపాలరెడ్డిగారు మంత్రి వర్గంలో చేరినందువల్ల ఆ వర్గం బలహీనపడింది. గోపాలరెడ్డిగారు పోటీకి సిద్ధపడనప్పుడు, అంతటి వ్యక్తిత్వం గల నాయకుడు యీ వర్గానికి దొరకలేదు.

కేరళఫలితం ప్రత్యక్షంగా చూచినతర్వాత, వివిధరాష్ట్రాలలో ప్రతిపక్షాలు బలపడడాన్ని గమనించిన తర్వాతగూడా పోటీపడి, స్పర్థలు పెంచుకోడం ప్రవినాశకరంగా వుంటుంది. అలాంటి వివేకహీనమైన పనికి పూనుకోనందుకు ఇరువర్గాలవారిని ప్రశంసిస్తున్నాము.

★

తన ఏకగ్రీవ ఎన్నికకు కారణభూతులు. ఎవరైనా వున్నారంటే, వారు గోపాలరెడ్డి గారొక్కరేనని సంజీవరెడ్డిగారు, ఎన్నిక అనంతరం అన్నారు.

సంజీవరెడ్డిగారన్నమాట అక్షరాల నిజం. గతపర్యాయం ఎన్నిక అనంతరం తాను ఎవరితో అయితే ఓడిపోయాడో, వారి మంత్రి వర్గంలో గోపాలరెడ్డిగారు ఎప్పుడైతే చేరుటకు నిర్ణయించుకొన్నాడో, ఆనాడే గోపాలరెడ్డిగారిని బలపరచినవర్గం బలహీనపడి పోతుందని అందరూ అనుకున్నారు. ఆనాడే సంజీవరెడ్డిగారి మంత్రివర్గానికి అయిదేర్లు "స్థిరత్వ" అయింది. గోపాలరెడ్డిగారు అప్పుడు చేరకుండా బయటవుండివుంటే, యిప్పుడు పరిస్థితి ఎలావుండివుండేదో చెప్పలేము. కాని గోపాలరెడ్డిగారు నాయకుడుగా సులభంగా ఎన్నుకోబడి వుండేవారని సామాన్య రాజకీయవాదుల అభిప్రాయం. అదీగాక యిప్పుడు

పోటీ రంగాగారికీ ఇష్టంలేదు

గెలుపు ఖచ్చితమనే నమ్మకం లేనప్పుడు, పోటీచేసి భంగపోవడంకన్నా, పూరుకుండడమే మేలనే అభిప్రాయం ఏర్పడ్డది. ఈ అన్నికారణాలవల్ల పోటీకి సంజీవరెడ్డి వ్యతిరేకవర్గంవారు పోటీకి పూనుకోలేదని మా అభిప్రాయం.

కాని చివరినిముషంవరకు పోటీప్రయత్నముండినదని, శ్రీ గోపాలరెడ్డిగారు తీవ్రంగా కృషిజేసి, పోటిని నివారించి, ఏకగ్రీవ ఎన్నికకు దోహదమిచ్చారని తెలుస్తున్నది.

గూడా చెన్నారెడ్డి ప్రభృతులను నచ్చచెప్పి, పోటీ నివారించి, ఏకగ్రీవ ఎన్నికకు కారకులైనారు గోపాలరెడ్డిగారు. అందువల్ల తనఏకగ్రీవ ఎన్నికకు గోపాలరెడ్డిగారు కారకులని సంజీవరెడ్డిగారుచెప్పడం ఎంతో ఒప్పివున్నది.

★

సంజీవరెడ్డిగారి అదృష్టమునంటి, మరేమైనా అనండిగాని, యీదఫా నాయకత్వానికి పోటీ జరగడం రంగాగారికి గూడా యిష్టమున్నట్లులేదు. ఈ విషయం ఎంతో ముందుగా వారు తన అనుచరులకు చెప్పినట్లున్నది. కాని వారవుద్దేశ్యం, కేరళ సాధ్యత్వం తర్వాతగూడా

చీటికి మాటికి స్పర్థలు పెంచుకోగూడదనే అభిప్రాయం వారికి దృఢంగా ఏర్పడ్డట్లున్నది. ఇది యెంత ప్రశంసనీయమైన దృక్పథమో చూడండి! స్వార్థాన్ని వదలి, రాజకీయాలను రాజకీయ దృష్ట్యా పరిశీలిస్తే ప్రతి ఒక్కరూ రంగాజీవలెనే నిర్ణయానికి రాక తప్పదు. రంగాగారి రాజకీయ దూరదృష్టికియిదొక నిదర్శనం.

అవిభక్త మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసును వ్యతిరేకించి ఎన్నికలలో గెలిచినా, ప్రకాశంగారి సహకారంతో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడే ప్రమాదం కనపడగా, రంగాగారు చేపరటుగా తనపార్టీ సహకారాన్ని కాంగ్రెస్‌కు ఆయాచితంగా యిచ్చి, రాజాజీ మంత్రివర్గం ఏర్పడడానికి దోహదమిచ్చారు.

1955 లో, లచ్చన్నపోటి తన సహచరులకు సుతరాము అంగీకారం గాకపోయినా, కమ్యూనిస్టు ప్రమాదాన్ని గుర్తించి, వారిని ఒప్పించి, కాంగ్రెస్‌తో చేరి, కాంగ్రెస్‌కు అఖండ విజయం కలుగుటకు రంగాగారు కారకులయ్యారు.

కాని యిలాంటి సేవను, త్యాగాన్ని, దూరదృష్టిని గుర్తించలేని దౌర్భాగ్య దశలో దేశము, ప్రజలు, నాయకులు పడిపోవడం విచారకరమైన విషయం. స్థానికంగావుండు

—తరువాయి 7 పేజీలో

భద్రాచలం పడవప్రమాదంలో 200 మంది దుర్మరణం!

శవాలకొరకు యింకా అన్వేషణ

భద్రాచలంవద్ద గోదావరిలో రెండుపడవలు మునిగి యిప్పటికి 200 మంది మరణించారనే విషాదవార్త ఆంధ్రదేశాన్ని కలవరపరుస్తున్నది. శ్రీరాముని కళ్యాణాన్ని దర్శించి 10 తేది వుదయం దాదాపు 300 మంది రెండు పడవలలో బయలుదేరారు. నదిలో 100 గజాలు వచ్చినతర్వాత, చార్జి వసూలు జేసుకొనుటకు పడవలను నిలిపారు. సామాన్లకుగూడా డబ్బులడిగేసరికి ప్రయాణీకులలో కలకలం బయలుదేరింది. ఇంతలో ఒక పడవ ప్రక్కకు ఒరిగింది. అందులోని వారందరూ ప్రక్క పడవలోకి దూకారు. అది మునిగిపోయింది. 11 తేది ఉదయం వరకు 200 శవాలు బయటకు తీయబడినవి. అందులో 117 మంది స్త్రీలు, 18 మంది పిల్లలు, 65 మంది పురుషులువున్నారు. ప్రమాదం జరిగినవెంటనే కొంతమంది రక్షింపబడ్డారట. శవాలకొరకు యింకా అన్వేషణ జరుగుతూనేవున్నది. ప్రమాదం జరిగినచోట నీటిలోతు 10 అడుగులేకాబట్టి, ప్రవాహం వుధృతంగా లేదుకాబట్టి, తక్కిన శవాలుగూడా దొరకవచ్చునని వూహించబడుతున్నది.

ఇంత దారుణమైన పడవ ప్రమాదం ఇప్పటికి మన రాష్ట్రంలోనేగాదు, దేశంలోనే జరగలేదంటున్నారు. ఈ ప్రమాదానికి కారణాలేమిటో విచారణ జరిపించగలమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు. ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన విధంగా సాయపడవలసివున్నది.

రాజాజీ

రామాయణం

శ్రీమతి కొలకుల సావిత్రి

(గతసంచిక తరువాయి)

ఆ కాలమున సూర్యవంశపురాజు త్రిశంకుడు రాజ్యపాలన చేయుచుండెను. ఆ రాజు అనేక సంవత్సరములు పాలించిన యనంతరము మనుష్యాకారముతో స్వర్గలోకమునకు పోవలెనని వాంఛించెను.

అతడు తన గురువు వసిష్ఠుని సమీపించి తన కోర్కెను నెరవేర్చుటకు సాయమర్థించెను. కాని వసిష్ఠుడు అది శక్యముకాని పనియని యా ప్రయత్నమునుండి విరమించుకొనుమని రాజునకు బోధించెను. అతడు వసిష్ఠుని ప్రత్యుత్తరమునకు సంతృప్తి చెంది యా మహర్షి కుమారుల సాహాయ్యము కోరెను. తండ్రి నిరాకరించిన కార్యమును వమ్ముచేయుమని యడిగినందులకు మహర్షి పుత్రులు మండిపడిరి. వచ్చినత్రోవనే తిరిగి వెళ్లుమని గౌరవముగా నతనితో చెప్పిరి.

త్రిశంకరాజు తనయాశయము తీరక తన కోరికను ఇతరుల సాయమువలన నెరవేర్చుకొనెదనని వారితో పలికెను. వసిష్ఠుని కుమారులుగ్రులై శాపమును సృజించి "నీవు చండాలుడవగుదువుగాక" యని శపించిరి.

ఆశాపఫలితముగా త్రిశంకుడు మరునాడు ఉదయమున నిద్రలేచునప్పటికి భిన్నరూపుడై మసిగుడ్డలు ధరించి, కురూపియైన చండాలుడుగా మారిపోయెను.

నీచముగా ఇతని నగరపు ప్రజలు అతనిని గెంటి దూరముగా పోవుడనిరి. ఆ విధముగా అవమానింపబడి త్రిశంకుడు రాజ్యము విడిచి పారిపోయి తిండిలేక, విశ్రాంతిలేక పగలనక రాత్రియనక త్రిమ్మరుచుండెను.

చండాలుడుగా మారిపోయిన త్రిశంకుడు విశ్వామిత్రుని యాశ్రమము చేరెను. రాజు రూపముచూచి యా మహర్షి మనస్సు కరగి, "నీవు త్రిశంకరాజువుగదా? నీవు ఏ కారణమువలన నిట్టి దుస్థితిపాలైతివి? ఎవరిశాపమువలన?" అని ప్రశ్నించెను.

రాజు జరిగినసంగతి యంతయు వివరించి మహర్షి పాదములపైబడి, "నేను సుగుణవంతుడనగు రాజుగా పాలించితిని. ధర్మమార్గ మెప్పుడు తప్పలేదు; నేను ఏ పాపము నాచరింపలేదు; ఎట్టితప్పును సల్పలేదు; నా గురువుగారు వారికుమారులు నన్ను విడిచిపెట్టి శపించుటవలన నన్ను ఈ విధముగా నీకట్టెదుట గాంచుచున్నావు. నీవే నన్ను రక్షింపగలవు" అని ప్రార్థించెను.

విశ్వామిత్రునకు శాపమువలన రాజు చండాలుడుగా మారిపోవుటచే జాలికలిగెను. అతడు ఉద్రేకపూరితుడు; కోపము, కరుణ ప్రేమాదిభావ ప్రేరితములగు గుణములచే సులభముగా దన్నుదానే మఱచిపోగలడు. ఇది విశ్వామిత్రుని సహజ దుర్బలత్వము.

అతడు మృదుమధురములగు మాటలతో రాజును గాంచి, "నీకు స్వాగతము. ఓ రాజా! నీ న్యాయపరిపాలన గురించి విన్నాను. నీకు శరణు నిచ్చుచున్నాను. భయము చెందవలదు. నీవు జరుప నిశ్చయించిన యాగమునకు తగు ఏర్పాటును గావించెదను. ఇట్టి చండాలుని రూపముతోడనే నీవు స్వర్గలోకమునకు చేరెదవు. ఇది నిశ్చయము; నీ గురువు శాపము నిన్నడ్డుపెట్టజాలదు." అని గంభీరముగా బలికెను.

యజ్ఞమునకు ఏర్పాటులు చేసి మహర్షి మరల నొకపర్యాయము, "నా సాయము వర్ధించుట వలన నీ కోరిక చక్కగా నెరవేర్పబడి, ఇట్టి శరీరముతోడనే స్వర్గమునకు పోదువు." అని నమ్మబలికెను.

విశ్వామిత్రుడు ఉపపాదించిన యాగమునకు సమస్త మహర్షులను, వారి శిష్యగణమును ఆహ్వానించుటకై తన శిష్యులను నియమించెను. మహర్షి యాజ్ఞను తిరస్కరించి 'వచ్చుటకు వీలులేద'ని చెప్ప ధైర్యములేక ఋషులందరు యజ్ఞమునకు వచ్చుటకు సమ్మతించిరి.

కాని వసిష్ఠుని పుత్రులు మాత్రము ఆహ్వానమును త్రోసిపుచ్చిరి. ముఖ్యముగా వారు యాగము చేయుటకు క్షత్రియులకేమి హక్కు కలదనియు, అందును చండాలుని పక్షమున యజ్ఞము చేయుటాయని హేళనచేసిరి.

ఈవార్త యథోచితముగా కోపోద్దీపితుడైన విశ్వామిత్రునికి వినిపింపగా నతడు వసిష్ఠుని పుత్రులు చచ్చి ఏడుజన్మలు కుక్కమాంసము తిను జాతిగా పునర్జన్మము పొందునట్లు శపించెను.

అనంతరము మహర్షి యాగమును ప్రారంభించెను. విశ్వామిత్రుడు రాజు ఉన్నతమైన గుణగణములను పొగడుచు, స్వర్గమునకు త్రిశంకుని శరీరముతో పంపుట సఫలము చేయుటకొఱకు నితర మహర్షుల సాయమును కోరెను.

ఆహ్వానితులైన ఋషులు విశ్వామిత్రుని మహత్తరశక్తులను భయంకరమైన రౌద్రమును చక్కగా నెఱిగినవారు కావున, వారి సాహాయ్యమొసంగి బలపఱచుటచే యాగము జరుగుచుండెను. యాగమునకు దేవతలు దిగివచ్చి యజ్ఞవేదికకడ నైవేద్యము కొను సమయము ఆసన్నమాయెను. కాని దేవతలు రాలేదు.

కావున విశ్వామిత్రుని యజ్ఞము భగ్నమయ్యెను. యాగమున కేగుదెంచిన ఋషులందరు భయముచే పైకనుబలుకక విశ్వామిత్రుని పరాజయమునకు తమలో తాము నవ్వుకొనిరి.

రౌద్రముతో మండిపడుచు మహర్షి గరిటెడు నేయి అగ్నిజ్వాలలోపోసి, "ఓ త్రిశంకుడా! చూడుము. నా శక్తి. నీ ప్రయోజనము కొఱకు నేనార్జించిన సమస్తతపశ్శక్తిని వినియోగించెదను. నే నాచరించిన కఠినతపస్సునకు యోగ్యతయుండిన నిన్ను శరీరముతో స్వర్గమునకుఁ గొనిపోవుఁగాక! దేవతలు నా నైవేద్యమును నిరాకరించినను నే నేమాత్రము లక్ష్యముచేయను. ఓ త్రిశంకరాజా! మీఁదికిఁ బొమ్ము." అని నుడివెను.

అమానుష సంఘటన సంభవించెను. అచ్చటఁ జేరియున్న ఋషిసత్తములకు ఆశ్చర్యము కలిగించురీతిగా చండాలుని రూపముతో త్రిశంకుని కాయము స్వర్గమార్గమునకు లేచెను. విశ్వామిత్రుని తపశ్శక్తి లోకమునకు విస్పష్టమయ్యెను.

త్రిశంకుడు స్వర్గమును చేరెను. కాని ఇంద్రుడు వెంటనే వానిని క్రిందికి నెట్టుచు, "ఎవఁడవు నీవు? చండాలుని శరీరముతో

బాల చిత్రకారులు
పి. శ్రీధర్ (కుర్చీలో కూర్చున్నవ్యక్తి)
పి. ప్రభాకర్ (నిల్చున్నాడు)

స్వర్గమును ప్రవేశించుచున్నావు? ఓరీ మూర్ఖా! నీ గురువుచే శాపమును పొందుటవలన మరల క్రిందికిపొమ్ము." అని గర్జించెను.

త్రిశంకుడు స్వర్గమునుండి తలక్రిందుగా పడి, "రక్షింపుము నన్ను రక్షింపుము" యని బిగ్గరగా కేకలువెట్టెను.

విశ్వామిత్రుడు కోపోద్దీపితుడై యంతయుఁ గాంచుచుండెను. దేవతలకు సరియగు పాఠము నేర్పింపవలయునని నిశ్చయించి, "ఆగు మక్కడ, ఆగుము." అని బిట్టుగా నఱచెను. అచ్చటఁగూడిన మహర్షుల సమక్షమున నిట్టి వాక్కు లాడుచుండఁగా విశ్వామిత్రుఁడు దహరబ్రహ్మవలెఁ గాన్పించెను.

క్రిందికి దిగజారుచున్న త్రిశంకుని శరీరము అటులనే నిలిచిపోయెను. నక్షత్రమువలె ప్రకాశించుచు గాలిలో వ్రేలాడుచుండెను. విశ్వామిత్రుడు దక్షిణదిక్కున నూతన స్వర్గమును సృష్టించి ఎప్పటివలె క్రొత్త ఇంద్రుని, నూతన దేవతలను సృష్టించుటకు పూనుకొనెను.

ఇది దేవతలకు అనపేక్షితమగు నాకస్మిక సంఘటన అగుటచే అపరసృష్టిని ఆపివేయుమని విశ్వామిత్రు నభ్యర్థించి, 'ప్రస్తుతము త్రిశంకుఁడెచ్చటనుండెనో అచ్చోటనే యుండనిమ్ము. నీకీర్తిప్రతిష్ఠలవలె శాశ్వతముగా నీవు సృష్టించిన నక్షత్రములు ప్రకాశించుఁగాత. నీకోపము నుపసంహరించుకొని మాతో స్నేహితుఁడవుకమ్ము' అని వేఁడుకొనిరి.

ఆ విధముగా దేవతలు మహర్షిని శాంతపఱచి తిరిగివెళ్ళిరి. తన తపస్సులచేత సంపాదించిన సమస్తశక్తులు ఇట్టి నిరర్థక వ్యవహారముచే వ్యర్థమై పోయెను! (సశేషము)

Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies,
P. B. No. 109 VIJAYAWADA-1.

* * పిడివాదంతో కూడుకొన్న రాజకీయ సిద్ధాంతంనుండి వుద్భవించి * *

ప్రజాతంత్ర విరుద్ధమైన రాజకీయ యంత్రాంగంద్వారా నిర్వహించబడుతున్న

చైనా భూ సంస్కరణలు మనకు ప్రమాదకరం!

ప్రధాన నివేదికతో విభేదిస్తూ యిరువురుసభ్యుల ప్రత్యేక నివేదిక

చైనా వ్యవసాయ విధానాన్నిగూర్చిపరిశీలించుటకు భారత ప్రభుత్వం శ్రీ ఆర్. కె. పాటిల్ నాయకత్వాన ఒక పరిశీలన సంఘాన్ని చైనాకు పంపింది. ఆసంఘం ప్రభుత్వానికి తమ నివేదికను అందజేసింది. కాని. ఆ సంఘంలో యిరువురు సభ్యులు – అఖిలభారత సహకారసంఘ గౌరవ కార్యదర్శి శ్రీ బి. జె. పటేల్, బొంబయి సహకార సంఘాల రిజిష్ట్రారు శ్రీ యఫ్. యస్. రాణాగారలు యితర సభ్యుల అభిప్రాయాలతో విభేదించి ప్రత్యేకంగా తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి అందజేశారు. వారి నివేదిక పాఠాన్ని దిగువయిస్తున్నాము.

—సం. జ. రై.

మేము యీ భిన్నాభిప్రాయమును ప్రకటించడానికి కారణం–చైనాలో సమష్టి వ్యవసాయమునకు సంబంధించి, జపానులో సహకారోద్యమ అభివృద్ధిని గురించి, యిండియాలో అనుసరించదగు విధానమునకు సంబంధించి, మాసహచరులతో మాకు మూలసూత్రాలలోనే భేదాభిప్రాయాలేర్పడినవి. చైనాలో జరుగుచున్నదానిని భాష్యీకరించడంలో, జపాను సహకారోద్యమ విజయాలను ప్రోసిరాజనుటలో, మా సహచరులు పాక్షికంగా చిత్రించినందువల్ల, మా అభిప్రాయాలను, వివరణమును దేశంముందుంచకపోతే, మా కర్తవ్యాన్ని విస్మరించినవారమౌదుము.

విదేశాలలో జరిగే మార్పులను సానుభూతితో చూడవలసిందే. కాని యిది, వివర్శనాయుత పరిశీలన లేకుండా మనముందుంచిన విషయాలను తేలికగా అంగీకరించేట్లుగాని, మన ప్రజలను తప్పుత్రోవ పట్టించడానికి చెడ్డవిషయాలను అస్పష్టంగా చెప్పేట్లుగాని వుండరాదు. వ్యవసాయం మనదేశంలో అత్యధికసంఖ్యాకులకు జీవనాధారము. కాబట్టి మనమనుసరించే ఏ వ్యవసాయవిధానముకాని అత్యంత ప్రాముఖ్యమైనదిగా వుంటుంది. ఒక దేశంలోని పరిణామాలను గుణదోష వివేచకమైన పరిశీలన జేయకుండా మన విధానాలను వాటి ప్రభావానికి లోబడి రూపొందించుకొంటే, అందులోను ఆ పరిణామాలు యిటీవల వుత్పన్నమైనవికాగా, అవి, ప్రజాతంత్ర విరుద్ధమైన రాజకీయ యంత్రాంగంద్వారా నిర్వహింపబడే ఒక పిడివాదంతో కూడుకొన్న రాజకీయ సిద్ధాంతంనుండి వుద్భవించే వ్యవసాయ విధానాలుగల ఒక దేశానికి సంబంధించిన వైనప్పుడు, అత్యంత ప్రమాదకరమని మేము భావిస్తున్నాము.

కమ్యూనిష్టు సిద్ధాంతాన్ని, కమ్యూనిష్టు ప్రభుత్వం అవలంభించే వ్యవసాయ విధానాన్ని విశదపరచి, అలాంటి విధానాన్ని, అట్టి పద్ధతులను పవరించకుండా, మనదేశంలో ప్రవేశపెట్టగలమనడం తప్పుత్రోవ పట్టించడమే కాగలదు. కమ్యూనిష్టు సిద్ధాంతంమీద ఆధారపడినవిధానాన్ని అమలుజేయడం, వాటినమసరించే పద్ధతుల మీద ఆధారపడి వుంటుందనీ, అవిరెండూ వాస్తవంగా విడదీయరానివనీ మేమభిప్రాయపడుచున్నాము.

చైనాలో భూసంస్కరణలు,సమష్టివ్యవసాయాన్నిగురించి మాకేర్పడిన అభిప్రాయాలు; చైనా ప్రభుత్వమూ, చైనా సహకారసంఘాల వుద్యోగులు, యిచ్చిన సమాచారం కమ్యూనిష్టు పత్రికలు, మేము సందర్శించిన సహకార సంఘాలనుండి సేకరించిన సమాచారంమీద ఆధారపడి ఏర్పడినవే.

మోసయుతంగా రైతాంగాన్ని సంపూర్ణ శ్రామికవర్గంగా మార్చేందుకు మొదట్నుండీ అక్కడ వ్యవసాయ విధానం రూపొందించబడింది.

1950లో రైతాంగ భూస్వామ్య విధానాన్ని ప్రవేశపెట్టడమే భూసంస్కరణల ప్రధానాశయంగా ప్రకటించబడెను. స్వేచ్ఛగా భూమిపై యాజమాన్యం, కొనుగోలు, విక్రయం, కౌలుకిచ్చేహక్కు రైతుకివ్వబడునని శాసించబడెను. (వ్యవసాయ సంస్కరణల చట్టం-1,30 సూత్రములను చూడుడు.) 1953 మార్చి నెలలోకూడ, రైతాంగపు ఆర్థికవ్యవస్థ యథావిధిగా కొనసాగింపబడుతుందనీ, చాల కాలంవరకు అభివృద్ధి జేయబడుతుందని ప్రకటింపబడెను. అంతేగాక, భూసంస్కరణలు ప్రవేశపెట్టబడిన చోటల్లా భూమిపై రైతు స్వామ్యము కాపాడబడుతుందని చైనా కేంద్రకమ్యూనిష్టుకమిటీ, 1953 మార్చి 26 తేదీ తీర్మానించియుండెను. కాని 1954 లో

పేరుపెట్టి అనేకమందిని చంపివేయడమో, శిక్షించడమో జరిగింది. ఇది, మొత్తం రైతాంగంయొక్క హృదయాలలో చాలపెద్ద మానసిక ప్రభావాన్ని కలిగించి యుంటుంది.

భూసంస్కరణలను ప్రవేశపెట్టడానికి వారనుసరించిన హింసాయుత పద్ధతులను చైనా దాపరికం జేయలేదు. 1950 జనవరి 13 తేది "యాంగ్ట్జీ డెయిలీ" సంచికలో, తమ ఆస్థులను వదలిపెట్టేలాగున తమ పార్టీ సభ్యులు భూస్వాములను వత్తిడి కికారనీ, వదలిపెట్టకపోతే మోసలతో కాళ్లు చేతులు విరగకట్టి, చావ బాదివారనీ, ప్రజల వుద్రేకాలు రెచ్చిపోయినప్పుడు నిర్దాక్షిణ్యంగా ఆరెస్టులు జరిగినవనీ, వర్గ పోరాటం సందర్భంలో భూస్వాములు హింసకు గురిచేయబడ్డారనీ, ప్రకటింపబడెను. 1952 ఆగష్టు 20 తేదీ చాంగ్ షియాంగ్ ... పత్రికలో, భూస్వాము లనేవారు, ఒక సాంఘిక శక్తిగాలేకుండా తుడిచివేయ బడ్డారని

రైతును కూలీగా మార్చడం అభ్యుదయమా?

నూత్న విధాన పరిణామము

చైనా కమ్యూనిష్టు ప్రభుత్వంయొక్క వ్యవసాయ విధానం – భూపంపకంనుండి సమష్టి వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటువరకు– మార్క్సిస్టు లెనినిస్టు ప్రధానసూత్రాల దృష్ట్యా రూపొందించబడినవని మా వాదం. "రైతులు శ్రామిక నియంతృత్వానికి లోబడియుండవలసిందే. ఇది అంతా ఒకేసారి గాకుండా, వర్గాలు వర్గాలుగా, దశలు దశలుగా జరగాలని లెనిన్ చెప్పియున్నాడుకదా. "శత్రువులను విడబరచండి, ఒకేసారి వారితో పోట్లాడకండి, వారిని బలహీనపరచి తర్వాత తుదముట్టించండి" అని చైనా వ్యవసాయ మంత్రి శ్రీ లియో చెప్పియున్నాడు. తమ భూసంస్కరణోద్యమం వర్గపోరాటంమీద ఆధారపడివుందనీ; ప్రారంభంలో భూస్వాములపై రైతుల పోరాటమూ; తర్వాత ధనిక రైతులపై బీదరైతాంగం పోరాటమూ జరిగిందని మాతో ఉప ప్రధాని తెంగ్ ... అన్నాడు. చైనా వ్యవసాయ సహకార సంఘాల నిర్మాణచరిత్ర అంతా పై చెప్పిన దానికనుగుణ్యంగా జరిగిందే. భూస్వాములను హతమార్చేందుకు భూమి రైతుకేననే నినాదంతో రైతుల నుత్సాహపరిచారు. తర్వాత ఎవరి భూమికి వారే యజమానులని నమ్మించి, వారి భూస్వామ్య హక్కుకు తగిన పరిహారమిస్తామనిచెప్పి ప్రాథమిక సహకార సంఘాలలో రైతులనందరిని చేర్చివేశారు. తర్వాత రైతుల భూస్వామ్య హక్కును రద్దుజేసి, సోషలిజం పేరుతో రైతులను నిర్భాగ్యులు కూలీలుగా మార్చివేశారు. ఈ ఎత్తుగడలను అభ్యుదయకరమైనవిగా భావిస్తూ మా సహచరులు పొందిన ఉత్సాహానికి మేము భాగస్వాములం కాలేము.

ఆకస్మికంగా ఆ విధానం మార్చబడెను. కొత్త రాజ్యాంగచట్టం 8వ సూత్రంప్రకారం ధనిక రైతుల ఆర్థిక వ్యవస్థను నిర్బంధపరచి, క్రమక్రమంగా దానిని తుదముట్టించుటే ప్రభుత్వవిధానంగా చెప్పబడెను.

హింసాయుత పద్ధతులపై భూసంస్కరణలు

కమ్యూనిష్టు చైనాలో కడపటి పరిణామాలను గ్రహించాలంటే, భూసంస్కరణలు ప్రవేశపెట్టబడిన విధానం అత్యంత ప్రాముఖ్యత వహిస్తున్నది. భూసంస్కరణల పూర్వ చరిత్రను పరిశీలిస్తే, చాలమంది భూస్వాములను ధనికరైతులను దయా దాక్షిణ్యాలు లేకుండా తుదముట్టించడం జరిగింది. అభివృద్ధి నిరోధకులనీ, విప్లవ ప్రతీఘాతకులనీ, విచ్ఛిన్నకారులనీ, కోమింటాంగ్ ఏజెంటులనీ

ప్రకటింపబడెను. "ఇన్ఫర్మేటరీ లేబర్" అనే పేరుతో నిర్బంధశ్రమకు గురిచేయబడి ఎందరు భూస్వాములు చంపబడిరో లేక శిక్షింపబడిరో చెప్పడం సాధ్యంకాదు.

1952 సెప్టెంబరు 26తేదీ కొమిన్ ఫారం పత్రికలో కేంద్ర కమ్యూనిష్టు కమిటీ సభ్యుడు శ్రీ పోయి-పో, గడచిన మూడేండ్లలో 20 లక్షల మంది బందిపోటు దొంగలను తుద ముట్టించామనీ, యిప్పుడు చైనాలో బందిపోటు దొంగలు లేనేలేరనీ, సాంఘిక వ్యవస్థ సుస్థిరమైనదనీ ప్రకటించారు. బందిపోటు దొంగలూ భూస్వాములూ ఒకే గాటన కట్టివేయబడుతుంది గనుక, భూ సంస్కరణల అమలు జరిపిన కాలంలో చంపి

—కొరవ 10 పేజీలో

జమీన్ రైతు

హేవిళంబి నామ సంవత్సర చైత్ర బహుళ త్రయోదశి
22 చైత్రం 1879 (12—4—1957)

కాంగ్రెస్‌వాదులు: పదవులు

శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఎన్నుకొన్నందుకు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సంతోషపడలేదు. పైగా ఒకేవ్యక్తిని ఎల్లకాలమూ ఎన్నుకోడం వాంఛనీయం కాదని వారు హెచ్చరించారు. ప్రజాసేవకు అధికార పదవే పరమార్థం కాదని పండిట్జీ విశ్వాసం. పదవీ తృష్ణ వారిలో శూన్యం. అందువల్లనే వారు దేశానికి నాయకత్వం వహించగలుగుతున్నారు. పదవివున్నా, లేకపోయినా దేశానికి సేవ జేయుగలమనే ఆత్మ విశ్వాస ముండబట్టే, నెహ్రూ వద్దన్నా, దేశనాయకత్వం వారికి తప్పడంలేదు.

కాని రాష్ట్రాలలో కాంగ్రెస్ వాదులస్థితి జుగుప్సాకరంగా వుంటున్నది. పదవీవ్యామోహం మినహాయిస్తే, యీనాడు వీరి కార్యక్రమం శూన్యమనే చెప్పవలసి వుంటుంది. అధికార పిపాసవల్ల ప్రజాసేవ, దేశసేవ లేకుండా పోవడమటుంచి, వ్యక్తిగత ద్వేషాలు, స్పర్ధలు పెరిగి, సంస్థ వినాశానికి హేతువుగా పరిణమించింది. కాంగ్రెస్ వాదులలో జీర్ణించిపోయిన యీ వ్యామోహాన్ని అదుపులోపెట్టి, వారిదృష్టి ప్రజాసేవా కార్యక్రమాలవైపుకు కొంతైనా మరలించకపోతే, కాంగ్రెస్ సంస్థ, తద్వారా దేశము అయిదేళ్ళ అనంతరం అత్యంత క్లిష్ట దశలో పడిపోతవి.

ఈ ప్రమాదాన్ని కాంగ్రెస్ అగ్రనాయకులు కొంతవరకు గుర్తించడం ముదావహం. కేవలం గుర్తించి ప్రయోజనంలేదు. వెంటనే తగినచర్యలు జరపడం అవసరం.

కాంగ్రెస్ అగ్రనాయకులు యీ విషయంలో ఏమిచేశారు? ఇప్పుడేదో పార్లమెంటు సభ్యుడుగాగాని, శాసనసభ్యుడుగాగాని వున్న వ్యక్తి రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులుగా వుండకూడదని, యీ సూత్రం యికముందు అమలుజరుప నిశ్చయించారని ఢిల్లీనుండి వార్తలు వస్తున్నవి. అసలు కాంగ్రెసు రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడుగా, కార్యదర్శిగావున్న వ్యక్తులు శాసనసభ్యులైనంతమాత్రాన నష్టం జరగడంలేదు. కాని కాంగ్రెస్ సంస్థను తమ ముఠాప్రయోజనాలకు పూర్తిగా వినియోగించుకోవడంలాంటి దుష్కృత్యాలవల్ల కాంగ్రెస్ తనప్రతిష్ఠను, పలుకుబడిని కోల్పోతున్నది. ఇలాంటిపని జరుగకుండా హైకమాండు కఠినంగా వ్యవహరించాలగాని, అన్నివిషయాల్లో 'శాటస్థ్యం' అర్థంలేనిదిగా వుంటుంది.

ఒకసారి పదవి వసూళ్ళపించినవారు, ఎల్లకాలం దానిని పట్టుకొని వ్రేలాడగూడదని అగ్రనాయకులు మాటవామెతన అంటారుగాని, అలా జరగకుండా చేయుటకు తీసుకుంటున్న చర్యలేవి? ఇప్పుడుజరుగుతున్న వివిధ రాష్ట్రాల శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఎన్నికలను గమనించండి. 1937 లో నాయకులైన వ్యక్తులే, యీనాడుగూడా ఎన్నికైనారు. అట్లనే మంత్రులుగూడా! ఎన్ని దశాబ్దాలుగడచినా అందలంఎక్కిన వారు దిగకుండా తెూయించుకోవాలంటే, ఇంకేవారి దరుచ? వారిలో నిరుత్సాహము, నిస్పృహా, రాకఏమౌతుంది? వారిలో ఉత్సాహం ఎలా వికసించగలదు? ఏదోఒక విధంగా ముఠాకట్టి, బలం సంపాదించుకోగలిగితే, కాంగ్రెస్ హైకమాండువారు, వారెటువంటివారైనా, ముద్ర వేస్తున్నది. హైకమాండులోని ఈ బలహీనతవల్ల ముఠాల వ్యవహారం విచ్చలవిడిగా సాగిపోతూ, ముఠాలకోరకు పీవానికి పాల్పడలేని కాంగ్రెస్‌వాదులు; నీతి నిజాయితీ; సేవ, త్యాగం; అర్హత సమర్థత; ప్రజావిశ్వాసము, ప్రజలలోపలుకుబడి గలిగిన నాయకులు వెనుకబడిపోవడం జరుగుతున్నది. ఈ పరిస్థితి కాంగ్రెస్‌కు వినాశహేతువేగాని, ఆరోగ్యకరంగాదు!

అగ్రనాయకుల వైఖరిలో మార్పు రావాలె. వారి ధోరణిలో మార్పు రావాలె. శాశ్వతంగా పదవినంటిపెట్టుకోడాన్ని — ఆవ్యక్తి ఎంత గొప్పవారైనాసరే — సహించగూడదు. అలాంటి వారుంటే కఠినంగా వారిచేత మాన్పించవలెను. అట్లనే కేవలం సంఖ్యాబలానికేగాక, అర్హతగలిగి, పదవికి తాతగిన సీనియారిటీగల వ్యక్తులుంటే అలాంటి వారికి అవకాశం తప్పక కల్పించవలసి వుంటుంది. అప్పుడుగాని కొత్తవారికి అవకాశం దొరకదం; దానివల్ల పరిపాలనలో సమర్థత, నిర్దుష్టత, చురుకుదనం కలుగడం జరగదు. అదీగాక కేంద్రంలోగాని, రాష్ట్రాలలోగాని పెక్కుమంది మంత్రులు వయోవృద్ధులు. వీరు ఎంతోకాలం పనిజేయలేరు. రెండవ శ్రేణివ్యక్తులు తగినంత పరిపాలనానుభవాన్ని సంపాదించుకోకపోతే, దానివల్ల తీరని నష్టం వాటిల్లగలదు. ఈ దృష్ట్యాగూడా ఎక్కువమంది క్రొత్తవారికి అవకాశమివ్వవలసిన అవసరం ఎంతో వున్నది.

హైకమాండు కరకుతనంమీద, దాని నిష్పాక్షికతమీద, విశాలభావంమీద కాంగ్రెస్ క్రమశిక్షణ, సంస్థఅభివృద్ధి, ఆధారపడివుంటాయి. చెప్పే ఆదర్శాలకు రూపకల్పన జరిగితే లాభముంటుంది. మునుపటివలె మాటలతో సంతృప్తి పడక, కాంగ్రెస్ వాదులలోని పదవీవ్యామోహాన్ని తగ్గించి, సేవాసక్తిని పెంపొందించుటకు హైకమాండు ఏమి చర్యలు తీసుకుంటుందో చూడవలసివున్నది.

— —

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

కాలము

చైత్రమాసమందు, ఆహార ధాన్యములు గిరాకి. ప్రజ్వలముగ కష్టము.

అశ్వనికార్తె

ఏప్రిల్ 13 తేది మొదలు 26 తేదివరకు అశ్వనికార్తె.

ఏప్రిల్ తిథులు

13 శని	చతుర్దశి	రా	8—4 గం. వ.
			ఆగవ సంవత్సరాది
14 ఆది ○	పూర్ణిమ	పా	5—54 గం. వ.
15 సోమ	బహుళ పాడ్యమి		
		పా	4—20 గం. వ.
16 మంగళ	విదియ	మ	3—10 గం. వ.
17 బుధ	తదియ	మ	2—30 గం. వ.
18 గురు	చవితి	మ	2—15 గం. వ.
19 శుక్ర	పంచమి	మ	2—30 గం. వ.

— —

—ఈవారంలో— మన దేశం

● 1937 నుండి అవిచ్ఛిన్నంగా ముఖ్యమంత్రిగా వున్నవారు దేశంలో ఒక్క శ్రీ కృష్ణసిన్హాయే! కాని యీదఫా యిక్కడ పోటీ వ్యవహారం హుందాగా లేకపోవడం విచారకరం.

● కేరళలో కమ్యూనిస్టులు తమకు లభించిన విజయాన్ని ప్రజా శ్రేయస్సుకు గాకుండా, తమ రాజకీయ స్వార్థంకోసం వినియోగించుకుంటారు.

1937 నుండి అవిచ్ఛిన్నంగా ముఖ్యమంత్రిగా వుంటున్న ఏకైక నాయకుడు శ్రీకృష్ణసిన్హా

అన్ని రాష్ట్రాల్లోను శాసనసభల కాంగ్రెసు పక్ష నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడితే, బీహారులో పోటీ జరగడం విచారకరమైన విషయం. ప్రజాస్వామ్యంలో పోటీలు సహజమే అయినా, బీహారు కాంగ్రెసు నాయకుని పోటీ కొత్త పుంతలు త్రొక్కడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. డాక్టర్ శ్రీకృష్ణసిన్హా, డాక్టర్ అనుగ్రహ నారాయణసిన్హాగారలు పోటీచేశారు. 36 ఓట్ల మెజారిటీతో శ్రీ కృష్ణసిన్హా బీహారు శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకుడుగా మళ్ళీ ఎన్నికయ్యారు. బీహారు ముఖ్యమంత్రి పదవికి శ్రీ కృష్ణసిన్హా, అనుగ్రహ నారాయణసిన్హాలమధ్య 1937 నుంచీ విభేదాలున్నా పోటీ ఎప్పుడూ జరగలేదు. అప్పట్నుంచీ యిప్పటివరకు ముఖ్యమంత్రిగా హోం మంత్రిగా శ్రీ కృష్ణసిన్హా, ఆర్థిక మంత్రిగా డాక్టర్ అనుగ్రహ నారాయణసిన్హా గారలు వుంటున్నారు. గత 20 సంవత్సరాలుగా ఆ రాష్ట్ర రాజకీయాలలో వీరిద్దరు ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నారు. ఎన్నో రాష్ట్రాలలో నాయకత్వంలో మార్పువచ్చింది కాని బీహారులో మాత్రం మార్పు జరగలేదు. 1937 నుంచి ఏమార్పు లేకుండా బీహారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న కీర్తి దేశంలో శ్రీ కృష్ణసిన్హా గారొక్కరికేకలదు. ఈ పోటీజరిగింది పాట్నాలో. కాని

శ్రీ శ్రీకృష్ణసిన్హా

రాజ్యాంగపు కొత్త మోజు కేవలం అవకాశవాదంగా కనుపిస్తున్నది. అధికారం స్వీకరిస్తూ, కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకరన్ నంబూద్రిపాద్ చాల మితభాషణం చేశారు. అట్లనే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అజయఘోష్, కరాచీ, ఫైజ్‌పూర్ కాంగ్రెసుమహాసభల వాగ్దానాలను అమలు జరిపే బాధ్యత కేరళలో ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వంపైన పడిందని వుద్ఘాటించారు. ఇలా కమ్యూనిస్టులు కేవలం గాంధేయులైనట్లు, నిజమైన కాంగ్రెసు వాదులైనట్లు ప్రజ

కేరళలో కమ్యూనిస్టులు తమ విజయాన్ని రాజకీయ స్వార్థానికి వినియోగించుకుంటారు

ఉద్రేక పరిస్థితులున్నవనీ, అవాంఛనీయ పరిణామాలను తప్పించడానికనీ, ఆ బ్యాలట్ పెట్టెను ఢిల్లీకి తీసుకొనిపోవడమే అసంబద్ధంగావుంది. అంతేకాదు, ఆ పెట్టెను ఏ.ఐ.సి.సి. కార్యాలయంలో ఇనుపపెట్టెలో భద్రపరచి, రెండు పక్షాల ప్రతినిధుల సమక్షంలో కేంద్ర మంత్రులు శ్రీ సత్యనారాయణసిన్హా, సి. సి. బిస్వాస్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యం. చౌదరి, శ్రీమతి ఇందిరా గాంధి సమక్షంలో వోట్లలెక్కింపు జరగడం చూస్తే, కాంగ్రెస్‌వాదుల స్పర్ధలు ఎంతదూరం పోతున్నవో తెలుస్తుంది. ఏమైనా యీ వ్యవహారం హుందాగాలేదు.

* * *

కేరళలో కమ్యూనిస్టు కుట్ర

బ్యాలట్ ద్వారా కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం అపూర్వమైన విషయం. కేరళలో అధికారానికి వచ్చారేపో, భారత రాజ్యాంగానికి లోబడి పరిపాలన చేస్తామనడం ఆశ్చర్యకరమైన విషయం. కమ్యూనిస్టులెప్పుడూ ఏ దేశంలోను రాజ్యాంగములను గౌరవించలేదు కాబట్టి కేరళ కమ్యూనిస్టుల లను బుజ్జగించ జూచారు.

కాని కమ్యూనిస్టుల కుట్రలు అప్పుడే వెల్లడౌతున్నవి. ప్రముఖ బ్రిటిష్ కమ్యూనిస్టు శ్రీ డి. యన్. ప్రిట్ చెప్పినట్లు వెస్వెంటనే కమ్యూనిస్టు సమాజస్థాపన భారత కమ్యూనిస్టుల ఆశయం కాకపోవచ్చుగాని, కేరళలో తమకు లభించిన విజయాన్ని, ప్రజాశ్రేయస్సుకోసం కాకుండా, కమ్యూనిస్టులు తమ రాజకీయ స్వార్థంకోసం వినియోగించుకుంటారనుటలో ఎట్టి సందేహం లేదు. దేశంలో ఏ యితర రాష్ట్రంలోలేని క్రీడలు, సంస్కృతి అనే రెండు కొత్త శాఖలను ఏర్పరచడం వాటిని రాజకీయ సాధనాలుగా వినియోగించుకోడానికేనని స్పష్టమౌతున్నది. భూసంస్కరణలను తేస్తామన్నా, అవినీతిపరులను తొలగిస్తామన్నా ఎవ్వరూ కాదనడం లేదు. కాని రబ్బరు, కాఫీ తోటలను జాతీయం చేయాలనడంవల్ల, కమ్యూనిస్టుల వ్యాపార రంగంలో ప్రవేశించే దురుద్దేశ్యం విశదమౌతున్నది.

—తరువాత 12వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

నెల్లూరు పోస్టల్ పనివారల తృతీయ వార్షికోత్సవం

[illegible]

డాక్టర్ మోదీ శిబిరము

[illegible]

పింగాణి కార్మికుల సమ్మె

[illegible]

శ్రీ వినమ్మ హాస్టలు వార్షికోత్సవం

[illegible]

లక్ష్మయ్యగారికి 25 వేల విరాళం

[illegible]

సర్కిల్ జి. కె. నాయుడు సస్పెన్షన్

[illegible]

కొత్త డి. యస్. పి.

[illegible]

ఫిడేలునాయుడుగారికి వెంకటగిరి సన్మానం

[illegible]

విద్యార్థి యువజన శిక్షణ శిబిరాలు

[illegible]

విద్యార్థి శిబిరము

[illegible]

యువజన శిబిరము

[illegible]

స్థానిక విద్యార్థి శిబిరము

[illegible]

బాలికల శిబిరము

[illegible]

సర్వోదయ సమ్మేళనము

[illegible]

సి. వి. యం. హైస్కూలు వార్షికోత్సవం

[illegible]

కావలి నీరా భవనం

[illegible]

పల్లెల యానాదికాలనీ

[illegible]

నెల్లూరు స్టేషనుకు రైళ్ల రాకపోకలు

1–4–1957 తేదీనుండి

నెల్లూరునుండి ఉత్తరంవెళ్లే బండ్లు		రాక	పోక	నెల్లూరునుండి దక్షిణంవెళ్లే బండ్లు		రాక	పోక
1. కలకత్తా మెయిల్	రా.	11– 4	11– 8	1. పూరీప్యాసింజరు	రా.	3–18	3–23
2. పూరీప్యాసింజర్	రా.	11–47	11–52	2. కలకత్తా మెయిల్	రా.	3–42	3–46
3. పార్సెల్ ప్యాసింజర్	తె.	5–12	5–32	3. బిట్రగుంట. గూడూరు ప్యాసింజరు	ఉ.	7–56	8–10
4. మద్రాసు. విజయవాడ ప్యాసింజర్	మ.	2– 3	2–18	4. గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్	ఉ.	10– 8	10–11
5. ఢిల్లీజనతా ఎక్స్‌ప్రెస్	మ.	1–32	1–45	5. హౌరా. మద్రాసు జనతా (ఆదివారం మాత్రం)	మ.	11–36	11–39
6. గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్	మ.	2–27	2–30	6. విజయవాడ ప్యాసింజరు	మ.	1–15	1–20
7. మద్రాస్. హౌరాజనతా (మంగళవారం మాత్రం)	మ.	3–50	3–53	7. ఢిల్లీ-మద్రాసు జనతా	మ.	1–54	2– 5
8. గూడూరు, బిట్రగుంట ప్యాసింజర్	సా.	6–50	7– 0	8. పార్సెల్ ప్యాసింజరు	రా.	10–12	10–34

[illegible]

పట్టయ్య హాస్టలు

[illegible]

రాజకీయ బాధితులు

[illegible]

రోటరీ క్లబ్బు

[illegible]

సోమశిల ప్రాజెక్టు

[illegible]

ఆంధ్ర భాషతరంగాలు

[illegible]

కాలజ్ఞాన తత్త్వాలు

[illegible]

ఇల్లు అమ్మకం

[illegible]

భలే భలే కోళ్లు

★

* వైట్ లెగ్‌హారన్సు
* రోడ్ ఐలాండ్సు
* బార్డ్ ప్లిమత్ రాక్సు
* న్యూ హ్యాంప్‌షైర్సు
* బ్లాక్ మైనార్కాస్

★ ★ ★ ★

[illegible]

★ ★ ★ ★

మాడల్ పౌల్ట్రీ ఫారం

[illegible]

నెల్లూరు

1957 మద్రాసు ఎస్టేట్ల రద్దుచట్టం సవరణబిల్లు

ఇండియాకు స్వాతంత్ర్య మొచ్చింది గాని, ఇనాం రైతుకు రాలేదు.

1957 మద్రాసు యెస్టేట్లు రద్దుచట్టం సవరణ బిల్లు 21-2-57 తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో ప్రచురింపబడినది. బొబ్బిలియెస్టేట్లు లేక 1936 యెస్టేట్లు లేక ఇరువరం యెస్టేట్లని పిలువబడు యినాం గ్రామాలను - యినాం హ్యామ్లెట్లను - కంద్రికలను రద్దుచేయుటకీ బిల్లు సంకల్పించుచున్నది. గౌరవనీయులగు శ్రీ కళా వెంకటరావుగారి పుణ్యాన జమీందారీలు, 1908 యెస్టేట్లు మదరాసులో నున్నప్పుడే రద్దుచేయబడినవి. రద్దు బిల్లు మీద 1948-లో అసెంబ్లీలో మాట్లాడుచూ, 18 వేలలో నాటికి రెండుమాత్రమే 1936 ఎస్టేట్లు అనబడు యినాం గ్రామాలని చెప్పియుండిరి.

శ్రీ పి. పోలిరెడ్డి
ఇనాం రైతు రక్షణసమితి కార్యదర్శి.

అనగా సంయుక్త మదరాసు రాష్ట్రంలో యిరువరముల యినాము గ్రామాలు 360. వాటినిగూడ అప్పుడే రద్దుచేయుటకు బిల్లులో పెట్టిరి. కాని, సాధ్యంగాక పోయెను. అప్పుడు యినాందార్లు ఢిల్లీలోనుండి కాంగ్రెసు హైకమాండుతో రాయబారము జరిపి, 1936-యెస్టేట్లను మాత్రమప్పటికి బిల్లులోనుండివిడిచిపెట్టునట్లు చేసుకొనిరి. అందుచేత అవి యిప్పటివరకు రద్దుగాకుండ నిలిచిపోయినవి. 1956 లో జరిగిన సవరణ ననుసరించి, మజరాలు, కంద్రికలుగూడ యెస్టేట్లక్రిందికి తేబడినవి.

సె. 3 (2) డి లో నుండి యెస్టేటు పద నిర్వచనము స్పష్టముగాదు, వివిధార్థములు చెయ్యవచ్చును. అందుచేత యినాంగ్రామాలొక యెస్టేటు లనిపించుకొనుట, మరొకసారి కావనిపించుకొనుట జరుగుచున్నది. అందుచేత కాలయాపన జరిగి, వ్యాజ్యములు పెరిగిపోయినవి. చివరకా పదనిర్వచనము తిలకాష్ఠ మహిష బంధనంలాగు తయారై అందులోని చిదంబరరహస్యం గ్రహించుట అగమ్య గోచరమైనది. కొరకు, యినాం గ్రామాలన్నీ యెస్టేట్లంటే చిక్కులేకుండపొయ్యేది. గ్రామాల జాబితాను ప్రకటించిన కష్టంలేకుండేది. రద్దును తప్పించుకొను నిమిత్తం, వందలాది యినాము గ్రామాలు పదనిర్వచనము సాకుచేసుకొని దాగుడుమూతలాట లాడుచున్నవి. మొదట యినాముగా నివ్వబడిన విస్తీర్ణం, గ్రామగుడికట్టునంతటిని సూచించకపోయిన, అది యినాం గ్రామమైనప్పటికి యెస్టేటుకాదని కోర్టు తీర్పులు స్థిరీకరించినవి. కాబట్టి యే పది ఎకరములో గ్రాంటులో చేరలేదని రుజువుచేస్తే చాలు యెస్టేటు కాదనిపించుకొనుటకు. ఈ లోపము వగైరాలను సవరణచేయుటకు 1955లో యెస్టేట్ల సెలక్టుకమిటి యేర్పాటు చేయబడెను. వారు మూడుమాసములు జిల్లాలు పర్యటనచేసి, యినాందార్ల, యినాంరైతుల సాక్ష్యమును, అర్జీలను తీసుకొని కొన్ని సిఫార్సులను నివేదించిరి. పూర్తిగ్రామం యివ్వబడకపోయిన, యిచ్చినదొకభాగం ఐనప్పటికి దానినిగూడ యెస్టేటుగా పరిగణించవలయునని సిఫార్సుచేసిరి. దానిని గవర్నమెంటువారు అంగీకరించలేదు. కాబట్టి భాగములు మాత్రం యెస్టేటు క్రిందికి వచ్చుటలేదు.

ఇందుకు తార్కాణము కరివేన. కర్నూలు జిల్లాలోనిది. సెటిల్మెంటు ఆఫీసరు రద్దు చట్టం క్రింద విచారణ జరిపి కరివేన యినాం యెస్టేటని తీర్మానించిరి. యినాందార్లు అపీలుచేయగా, ట్రిబ్యునల్ యెస్టేటు కాదనిరి. రైతులు, శాసనసభ్యులు 1955 లో కరివేనలో సత్యాగ్రహం చేసి సుమారు వందమంది జైలుకుపోయిరి. దేశమంతట ఆందోళన కలిగినది. విజయవాడలో ఆంధ్ర ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటి అన్ని యినాం గ్రామాలు రద్దు చెయ్యవలసినదేనని తీర్మానంచేసిరి. సర్కారువారు సత్యాగ్రహుల నందరిని విడుదలచేసిరి. కాని, కరివేన గ్రామం యింతవరకు ఎస్టేటు క్రిందవచ్చుట కాని, రద్దగుట కాని జరగలేదు. కారణం? గ్రామంలో యే పది యెకరములో ఒరిజినల్ గ్రాంటులో రాలేదట. అటువంటి కరివేనాలు, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో వందలాది వున్నవి.

యెస్టేటు నిర్వచనానికి షెడ్యూల్ జతపరచిన, వివిధార్థములు తీయుటకు వీలులేకుండేది. 1904 యింపార్టిబిల్ యెస్టేటు చట్టానికి షెడ్యూల్ జతపరచి యున్నది.

రద్దుగాకుండ మిగిలిపోయిన యినాం గ్రామాలలో ఇక యినాందార్లదే పరిపాలన. రైతులు కోర్టులపాలై డబ్బు ఖర్చు పెట్టు చున్నారు. రైతుల క్షేమముకొరకు చేయబడిన చట్టములు:— మదరాసు యెస్టేట్లు ల్యాండు ఆక్టు, ఎస్టేట్ల రద్దుచట్టం, శిస్తుతగ్గింపుచట్టం, అడవి రక్షణచట్టం, టెనెంట్సు ప్రొటెక్షన్ చట్టము, నిబంధనలు యీ యినాం గ్రామాలకు అన్వయించుటలేదు. ఎందుకు? అవి లా ప్రకారం యెస్టేట్లుకావు. రైత్వారీ గ్రామాలకు అన్వయించు రివిన్యూ రూల్సు రెగ్యులేషన్లు యితర రివిన్యూ చట్టములుకూడ వాటికి అన్వయించుటలేదు. ఎందుకు? అవి రైత్వారీ గ్రామాలు కావు. కనుక, రివిన్యూ రైడులో వాటిని అదుపులో పెట్టుటకు చట్టమేలేదు సంవత్సరానికొకసారి కోడి మొత్తం కట్టివేస్తారు. వారి యిష్టమొచ్చినట్లు పరిపాలన జరపవచ్చును. శిస్తులు హెచ్చించుట, భూములనుండి రైతుల తొలగించుట, అడవులు నరికించుట, ఈడ్లు మున్నుట, జరుగుచున్నవి. పన్నుకు రసీదులిచ్చుట, పట్టాలు, సర్వే సెటిల్మెంటు, రెమిషన్, సస్పెన్షన్, టక్కావిలోనులు, చెరువుల మరమ్మత్తు జరుగుటలేదు. సర్కారుకు రైతులకు సంబంధంలేదు. ఆర్థిక పరిస్థితి అధ్వాన్నం. నైతిక పరిస్థితి అధోగతి. రైతు లొకవిధమైన బానిసలే. రొదిరించిన పెక్కుబాధలు. మంగలి చాకళ్లకూడ బహిష్కారం పెట్టుతారు. ఈ కష్టాలన్నీ కొంతవరకు సినిమా పిక్చర్ "రోజులు మారాయి" అను తెరమీద చూపించినారు. ఇండియా కంతటికి స్వతంత్రము వచ్చినది, కాని యినాం రైతులకు రాలేదు. సేద్యములో శ్రద్ధ తగ్గినది. పండించుటకూడ తగ్గినది. అప్పులు పెరిగిపోతున్నవి. యినాందార్లకు మాత్రం యేమి సుఖముతో! ప్రతిదానికి కోర్టుకు యెక్కవలయును. సత్యాగ్రహ తత్వము పల్లెలకుకూడ ప్రాకుచున్నది.

ఎస్టేట్లను కనిపెట్టుట కోర్టులకు కష్టముగా నుండవచ్చును. యినాం గ్రామాలేవో తెలుసుకొనుట రివిన్యూవారికి సులభం. వారికి రిజిష్టరులున్నవి. కాబట్టి రివిన్యూ లెక్కల ప్రకారం యినాం గ్రామాలన్ని రద్దుచేసి, రైత్వారీ గ్రామాలక్రిందికి మార్చిన యిరుపార్టీలకు సుఖం. రైతాభ్యుదయం ఇప్పుడు ప్రచురించిన బిల్లులో ఈ సవరణలు జరుగవచ్చును. వచ్చే ఫసలినుండి తే 1-7-57 ది నుండి యినాం దారీని రైత్వారీగా మార్చునట్లు తేదీ నిర్ణయం అవసరం. లేనియెడల విఘ్నేశ్వరుని పెండ్లి. ఉత్తర ప్రదేశ్‌లో దళారీల నందరిని (యింటర్ మీడియరీసు) చట్టములోనే తేది నిర్ణయించి రద్దుచేసినారు. శాసనసభ్యులు యీ విషయములో శ్రద్ధ వహించిన రైతు లోకానికి గొప్ప మేలుకలుగును.

సాధించుకుంటేనే సోమశిల!

ప్రజల సహకారానికై ప్ర. సో. నాయకుల ప్రకటన

నెల్లూరుజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు బెజవాడ పాపిరెడ్డి, టి. చంద్రశేఖర రెడ్డిగారలు యీ దిగువ ప్రకటన గావిస్తున్నారు:-

తరతరాలుగా జిల్లా ప్రజలు ఆశించిన, ఆందోళన సాగిస్తూవచ్చిన సోమశిల ప్రాజెక్టుపై ఆశలు వదలుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రరాష్ట్రంవస్తే ప్రాజెక్టు వస్తుందని ఆశించి, నిరాశలపాలయ్యాము. కేంద్ర ప్రభుత్వం అమలుజరుపుచున్న ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనైనా - ఆంధ్రప్రభుత్వం సోమశిలను చేర్పించడానికి శిఫార్సు చేస్తుందని, అవిఘ్నంగా అమలు జరుగుతుందని తలపోశాము, కాని మన దురదృష్టం ఆంధ్రప్రభుత్వంగాని, నేటి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంగాని, ఈ ప్రాజెక్టు విషయం పట్టించుకోలేదు. చివరకి కేంద్రప్రభుత్వం గూడా, ససేమిరా లేదుపొమ్మని త్రోసివేసింది. యేకారణంతో నయితేనేమి సోమశిలకు డబ్బులేదుపొమ్మన్నారు. లోటుబడ్జెట్టులని వాటిని పూడ్చుకోవాలనే నెపంతో విరివిగా పన్నులేవో విధిస్తున్నారు. పెద్ద ప్రాజెక్టుల పనులేవో దేశంలో జరుగుతున్నవి. కాని తక్కువఖర్చుతో యెక్కువ ప్రయోజనం కలిగించే ఈప్రాజెక్టును నెల్లూరుజిల్లా వాసులు సోమరిలో లేకపోవడం శోచనీయం.

పెద్ద రిజర్వాయరు, బ్రహ్మాండమైన యెత్తున పెన్నానది నీటిని వినియోగించుకోవాలనే ప్రయత్నానికి అధికంగా ధనం అవుతుందని అనుకున్నా, నెల్లూరు జిల్లా వాసులు ఈమధ్యన ఒక సులువైన పద్ధతిని సూచించారు. దాని ప్రకారం పెన్నానది నీటిని తగినంత మోతాదులో సోమశిలవద్ద నిలువచేసి. నీటిని నది కిరువైపులా, మరలించి వుపయోగించను 7½ కోట్ల రూపాయలలో డైవర్షన్ డ్యామును కట్టవచ్చు. దీన్ని ఇంజనీర్లుకూడా అంగీకరించారు. ఇందుకయ్యే ఖర్చుకుగాను రైతాంగం, ప్రయోజనంలో పెట్టబడే భూములకు ఎకరానికి ఒక నిర్ణీతమైన పద్ధతిని విరాళాలుగా ప్రభుత్వానికి చెల్లించుకుంటామని కూడా జిల్లా తరఫున కొంతమంది హామీ యిచ్చారు.

అన్నిప్రయత్నాలూ విషాదకరంగా అంతమైపొయ్యాయి. సరిగ్గా యిదే మస్థితి కావలి-కనుపూరు కాలువకు. నెల్లూరుజిల్లా ఉత్తర ప్రాంతాల ప్రజలు నాగార్జునసాగరం హైలెవల్ ఛానలుకై చేసిన ఆందోళనకూడా, విఫలమై పోయినయి. ఈ పరిస్థితులలో ఇప్పుడిక మనమేమి చేయాలనేదే మన ముందున్న ప్రశ్న.

ఇక ప్రయోజనంలేదని నీర్లు వదలి ఊరుకుందామా? లేక తీవ్రమైన పటుతరమైన పద్ధతుల ద్వారా ప్రభుత్వం మన కోర్కెల న్యాయ అవసరాన్ని, సౌమ్యతను గుర్తించేట్లు చేయడమా?

సోమశిల, కావలి, కనుపూరు, నాగార్జునసాగర్ హై లెవల్ కాలువ వగైరాలను సాధించటానికి ప్రతి తాలూకాలోనూ పెద్ద యెత్తున- జిల్లా వ్యాప్తంగా, సభలూ, సమావేశాలూ, రానున్న రెండు మూడు మాసాలలో జరిపి, సమస్య తీవ్రతను ప్రజలముందుంచి - ప్రత్యక్ష చర్య యేదైనా అవసరమైతే - మునుముందుండి ప్రజలను సంసిద్ధం చేయడం ఒక్కటే మన కోర్కెల సాధనకు గల పరిష్కారమార్గం. దీనికై జిల్లావ్యాప్తంగా ప్రజలందరూ మాకు చేయూతనివ్వాలని, ఇచ్చి సోమశిల; కావలి-కనుపూరు కాలువ; నాగార్జునసాగర్ హై లెవల్ ఛానలు వగైరాలను సాధించగలమని ఆశిస్తున్నాము.

కోటిదాత డాక్టర్ అలగప్ప చెట్టియార్ అస్తమయం

పారిశ్రామిక వేత్త, విద్యా సంస్థలకు దాదాపు కోటి రూపాయలకుపైగా విరాళాలిచ్చిన దాత, డాక్టరు అలగప్ప చెట్టియార్ తన 48వ ఏట 5 తేది మద్రాసులో మరణించారు.

వీరి మరణం ఒక్క మద్రాసుకే గాక, యావద్భారత దేశానికే తీరనిలోటు.

ఆస్బెస్టోసు సిమెంటురేకులు

* * * *

మా వద్ద అన్ని సైజులలోను - శ్రేష్ఠమైనవి - మిక్కిలి గట్టిదనమైనవి లభింపగలవు.

—: స్టాకిస్టులు :—

మారడుగు పెంచలయ్యశెట్టి & బ్రదర్స్

సంతపేట — నెల్లూరు

ఏ. జె. శర్మతో మల్హార్

చిత్రము - నృత్యము

కూచిపూడి నాట్యకళానిధి శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రిగారి పుత్రుడు శ్రీ శర్మ. చాలాచిత్రాలకు నాట్యదర్శకుడుగా పేరుప్రతిష్ఠలు తెచ్చుకున్న శర్మ–చలనచిత్రాల్లోని నృత్యాలమీదా, దర్శకత్వ నిర్వహణమీద మా సినీ విలేఖరి శ్రీ మల్హార్‌తో వెలిబుచ్చిన అభిప్రాయాలు కేవలం పాఠకుల కోసమేకాక–ఫిలింపీల్డుకి సంబంధించిన వ్యక్తులకోసంకూడా నని గ్రహించాలి.

—సం. జ. రై.

చిత్రాలలో నృత్యాలసేవ ఎందుకు? వాటి ఆవశ్యకత ఏమిటి? అవిలేకపోతే వచ్చేనష్టం ఏమిటి?

లలితకళల సమన్వయమే చిత్రం అనీ, అది వినోద విజ్ఞాన ప్రచారసాధనమనీ – అంటాను. లలితకళలలో – నాట్యం పండిత పామర రంజకము, బహుళ ప్రచార సాధనమూను. ఇది ప్రాచీనమైనదీ, సంప్రదాయసిద్ధమైనదీను. సాంఘిక, వైజ్ఞానిక పురోగమనానికి నాట్యం ఎన్నో విధాలుగా దోహదం చేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.

చిత్రాలలో నృత్యాలు ఫలానా అని చెప్పడం అనవసరం అనుకుంటాను. ప్రజలకళ అది. ప్రజలకోసం అది. దానికి ఎప్పుడూ స్థానం ఉంటుంది. ఉప్పు లేని పప్పు ఎలా రుచించదో నృత్యాలులేని చిత్రమూ అంతే.

చిత్రంలో శోకరసమూ, బరువైన పాత్రలు, భారమైన సన్నివేశాలూ ఉంటాయి. ప్రేక్షకుణ్ణి కాస్తంతేయినా ఆ వుద్రేకభారంనుంచి మళ్లించి కొంచం అయినా తేలిక పరచడం అవసరం. ఆ సందర్భంలో నృత్యము, హాస్యమూ ఎంతో వినియోగపడతాయి. కూచిపూడి నాట్యంలో హాస్యానికి అందుకే అంత స్థానం ఉంది. నాట్యం విశ్వానికొక కావ్యం. నాట్యం విశ్వానికొక భాష్యం. అదిలేని చిత్రమూ ఉండదు. అదిలేని జీవితమూ, ఉండదు.

◆ ◆ ◆

నాట్యం ప్రజలకళ అనీ, ప్రజలకోసమే నాట్యమనీ అంటున్నారే. ప్రజాభ్యుదయానికి ఈనాట్యం ఎలా ప్రయోగించబడింది? ఏ విధంగా?

కళలన్నీ ప్రజలకోసమే. కళకోసం కళ అని నేనెప్పుడూ అంగీకరించను.

ప్రజాభ్యుదయానికి ఈ నాట్యం ఎలా ప్రయోగించబడిందో తెలుసుకోవాలంటే కొన్నివందల సంవత్సరాలనాటి కళాకృషిని ఒకసారి పరిశీలించాల్సి ఉంటుంది. ఆనాడు ఇంత నాగరికత బలియలేదు. అయినా నాట్యకారుడు మహా మేధాసంపత్తితో ప్రజలముందు గజ్జెకట్టి, మహోత్తమ సందేశాన్ని ఇచ్చి, నడిపించిన ఉదంతాలు ఎన్నో కనిపిస్తాయి. ప్రసవతంత్రం తెలియక – శిశురక్షణ, శిశుపోషణ దెబ్బతింటూన్న ఆనాటి ప్రజకి కూచిపూడి నాట్యకారుడు ఆరోగ్యశాస్త్రాన్ని బోధించాడు వాడవాడలా. పురిటిగది ఎలా ఉండాలో కూడా తెలియని ఆనాడు. ఒక వైద్యుడిగా దేశానికంతకీ ప్రబోధనలు చేశాడు. నాట్యకారుడు. వీరరస ప్రధానమైన గాథలు ఆడి ప్రజల్ని వీరరస రంజితుల్ని చేశాడు. స్త్రీలను, కళలను, నీతిని, రాజ్యతంత్రాన్ని- ఒక్కటేమిటి, సాంఘిక జీవితాన్నంతా బహుముఖంగా వికసింపచేసే ఆదేశాలను అందించాడు. అందుకే నాట్యకళ ప్రజలదని అన్నాను. అందుకే నాట్యకళ ప్రజలకోసం అని అన్నాను.

ఏ చిత్రమూ అని అడిగాను. అన్ని చిత్రాల్లోనూ అని చెప్పవచ్చు. నాట్యకారుడి పంథే కంలేని నాట్యం వుండదు. సందేశంలేని నాట్యం అంటూ ఉంటే – అది వ్యక్తిత్వం లేని నాట్య దర్శకుడి "పాపం" అంటాను.

◆ ◆ ◆

అయితే ఈనాటి చిత్రాలలోని అన్ని నాట్యాలూ సందేశాన్నిస్తున్నాయని, నాట్య ప్రమాణానికి నిలబడతాయనీ, నాట్యదర్శకుల వ్యక్తిత్వానికి చిహ్నాలుగా ఉన్నాయనీ అంటారన్నమాట?

నాట్య ప్రమాణాన్ని నిర్ణయించడం తేలికయిందికాదు. నాట్యదర్శకుల వ్యక్తిత్వాన్ని కొలిచే సాధనాలు లేవు. నాట్యదర్శకుడు తాను చేసిన కళాకృషిలో తనవున్న కళాతపస్సుతో – అర్పించే నాట్యాల బాగోగుల్ని చూచుకోనేది ప్రేక్షకులే. మంచిగా తోస్తే ఆదరిస్తారు. లేకపోతే మూలివిరుస్తారు. అంతే! ఇక్కడ ఒక్కమాట చెప్పకుండా ఉండలేక పోతున్నాను. చిత్రం అన్నది వివిధ సాంకేతికుల, కళాకారుల "సంయుక్త మేధాకృషి". విధిగా నృత్య దర్శకుడు వారితో కలియాల్సి వస్తుంది. తన చిత్రానికి వ్యతిరేకం అయినా "ఫిలిం టెక్నిక్" దృష్ట్యా వారితో "సై" అనాల్సివస్తుంది. అంచేత అతని వ్యక్తిత్వం – అతనిలోంచి తెరమీదకి అచ్చుగుద్దినట్లు రాకపోనూవచ్చు. అందుకే విమర్శకుల్ని, నాట్య దర్శకుణ్ణి సానుభూతితో చూడండి అని అంటాను. మీరంటూన్న మాటల్నిబట్టి చూస్తూంటే చిత్రం ఈనాటి నాగరికుడిది. నాట్యం ఆనాటి సాంప్రదాయం. ఆనాటి సాంప్రదాయాన్నే ఈనాడూ నడిపించ దలచారా? ఆనాటికీ ఈనాటికీ ఎంత మార్పుఉంది? నాట్య సాంప్రదాయం మారిందా?

సత్సంప్రదాయాలు యుగాలనుంచి యుగాంతంవరకు ప్రవహిస్తూనేవుంటాయి. సంప్రదాయాలే జాతియొక్క నిధులు. ఆ నిధులరక్షణే ప్రజావిధి, ప్రభుత్వవిధి. నాట్యసాంప్రదాయం, నాటినుంచి నేటిదాకా ప్రవహిస్తూనేవుంది పవిత్రగౌతమిలా. వివిధ కళాకారుల కళాతపస్సులో, కళాకృషిలో కొత్తకొత్త వ్యక్తిత్వాలతో పులకించి, నాట్యసాంప్రదాయం నిత్యం కొత్తవసంతంలా, కొత్త పెళ్ళికూతురులా ముచ్చటగానే వుంది.

◆ ◆ ◆

అయితే చిత్రాల్లో ప్రవేశపెట్టబడుతూన్న నృత్యాలన్నింటిలోనూ సత్సంప్రదాయాలే కనిపిస్తున్నాయంటారా?

చెప్పలేను. లోకోభిన్నరుచిః

◆ ◆ ◆

లోకంలో మీరూ ఒకరు కదా. మీ రుచి ఏమిటో, మీ అభిప్రాయం యేమిటో చెప్పండి?

నేను నాట్యకారుణ్ణి. నాట్యసాధన నా ధర్మం. విమర్శ నాకు తగని పని.

◆ ◆ ◆

బాగానే తప్పించుకున్నారు. అయితే శర్మగారూ నేటి చిత్రాలలోని – నాట్య ప్రమాణాన్ని, అంతస్థుని అధిగమింపజేసే సలహాల్ని ఏవైనా చెప్పకూడదూ?

చెప్పవచ్చు దానికేం? ధనసంపాదనే ప్రధానంగాకాక – నిజమైన కళాకృషిని పూజ్యభావంతో ఆరాధించే చక్కని యువతీ యువకులు చిత్రసీమలోకి ప్రవేశించాల్సిన అవసరం ఎంతో ఉంది.

నాట్యశిల్పాన్నీ, కొరియాగ్రఫీని, నాట్యసన్నివేశాన్నీ, కాలాన్నీ, వాతావరణాన్నీ, చెప్పదలచిన భావాన్నీ, అభినయాన్నీ- నాట్యదర్శకుడు తన ఊహలో సవ్యవిధానంలో సమ్మిళితం చేసుకొని, సరిదిద్దుకొని- కళాకారులకి శిక్షణని కుశలతంగా యివ్వగల గాల్సిన ధర్మం ఎంతో కనిపిస్తోంది.

నాట్యప్రమాణం సిక అంతస్థుని అందుకో వాలన్న అభిప్రాయం నాట్యదర్శకుడికేకాక- టెక్నీషియన్స్ అందరకూ ఉంటేనే-ఈ అభిప్రాయం ఫలిస్తుంది. ఒప్పుకుంటారా?

తప్పకుండా.

అయితే మీరిప్పుడే యెన్ని చిత్రాల్లో నృత్యాలు కూరుస్తున్నారు?

సారథివారి "పెద్దరికాలు" చిత్రానికి నృత్యాలు డైరెక్టు చేశాను. నా శిక్షణలో రాగిణి చేసిన నృత్యం జనరంజకతని అందుకో వడమేకాక విమర్శకుల్నికూడా మెప్పిస్తుందని అనుకొంటున్నాను. బి. ఏ. ఎస్. ప్రొడక్షన్స్ "చెంచులక్ష్మి" చిత్రానికి ప్రస్తుతం పని చేస్తున్నాను.

◆ ◆ ◆

బావుంది. మీ నాట్యబృందం ఎలా ఉంది? కొత్త నాట్యాలేమైనా...?

నాట్య బృందాన్ని నడపడానికి తగిన ఉత్సాహం నాకు అందడంలేదు. అదే బాధగాఉంది. నాట్యం నా జీవితం, నాట్యం నా తపస్సు, నాట్యం నా ధ్యేయం, నాట్యం నా గేయం. నన్నూ నా కృషినీ మీరంతా నడిపించాలి.

నిరాశాపరులు కాకండి. మీ నాట్య తపస్సే మీకుబలం. మీకు ఆశీర్వచనం. అదే మిమ్మల్ని నడిపిస్తుంది. వస్తా మరి.

శివారెడ్డి పద్యాలు

కేరళ

కేరళ కమ్యూనిష్టుల
బారినిబడిపోయె; కొయ్యబారిన ప్రజలీ
తీరుపు జెప్పిరి; యెంతటి
మార్పు,యిందేయ్యాటి పెద్దమచ్చేర్పడియెనో

పాలకుండ నేల పగులగొట్టేశారు,
సరికేవారు కల్పతరువుగూల్చి,
మెప్పి చేతికెయ్యి మొంగలిపువ్విచ్చారు
దక్షిణాన యడిగెదాతలేమి.

పంచిపెట్టిన్ను పాపిష్టియాపత్తు
నుద్ధరిస్తె ప్రజలువద్దటన్న,
మోటుప్రజలకెల్ల ఓటింగుహక్కిచ్చి
సారమేమివాళ్ళ జప్పరిస్తె?

నెహ్రూపాపబీతి, నిప్పాయమయోగమ్ము,
దేబిరయ్యబట్టి దేరెతనము,
నేటిబూర్జువాల శాటస్త్యభావమ్ము,
తీరుతెన్నెగొంత తెలిశకును.

నెహ్రూపదవి నొక్క నెలరోజులివ్వండి
నాకు, కమ్యూనిస్టువాదుపురుగు
రూపుమాపకుంటె నాపేరుమార్చండి,
సహవుగుంటె పనులుసాగుతాయ?

జనవాణి

పరిగతూచినట్లు సమయానికొచ్చాను,
కాఫీజాంగ్రి ఒక్కకారమిచ్చి
సక్కరించెనమ్మ జనవాణి, బన్‌బార్జి
దండగనుకొని పోని దానికేంది!

ఏ. సి. రెడ్డితాను యేంచెంపొజెప్పాడు,
నాగ్లబోలు నీశ్యవమిలివాడు,
కుప్పగంతులేసి తప్పించుకున్నాడు
కప్పగంతులెట్లొ కళ్ళులిపిమి.

ఆడిపోసివారొ, యాశీర్వదించారో
పొగడివారొ లేక తెగడివారో
మా జమీనురైతు, మరుపూరుకొట్టిరెడ్డి
యేదొగాని నాకు బోధపడదె.

మొదటిపేజి సెహ్రాముఖచిత్రమునకాది,
చివరనున్న ఫొటో సినిమతార
పర్వాలేదనాది, పరపరేమైనా కనుక్కోను
త్రేలుదెల్లమిగతవిషయముల్లా.

పిండిమిల్లు కావలెను

* * *

నెల్లూరు మునిసిపల్ లైసన్సుపొందినమంచి కండిషనులో నున్న పిండి - శీకాయ వగైరా మిల్లు కొనుటకుగాని, లీజుకుగాని కావలెను. వివరములను "పద్మా కాఫీస్టోర్సు, యమునా బిల్డింగ్సు, ట్రంకురోడ్డు – నెల్లూరు" వారికి తెలుపండి.

కర్నూలు డి॥ ము॥ కోర్టులో

O. S. 174 of 54. E. P. 8 of 57.

అవుకు నాగన్న ... —వాది.
సేగిరెడ్డిగారి సుబ్బారెడ్డి —ప్రతివాది.

యీ నెంబరులోని వాదికి ప్రతివాది ఇవ్వవలసిన డిక్రీమొత్తము రాబట్టుకొనుటకు ప్రతివాదిచాలూకు స్థిరాస్తులను వాది జప్తుచేయించినాడు. జప్తుకాబడిన ఆస్తులను వాది యేలంనకు కోరినాడు. వేలమువాయిదా 17–6–57 తేదికి వున్నది. కావలసినవారుపాడుకోవచ్చును

మరా: జప్తుకాబడిన స్థిరాస్తుల వివరము వాదివకీలుగారిఆఫీసులో చూచుకోవచ్చును.

—సి. జానకీపతిరావునాయుడు,
వాది వకీలు

In The Court of the Subordinate Judge of Anantapur.

O. P. No. 21 of 1937. E. P. 15 of 1956.

H. Kasipathi ... ... —Decree Holder.
B. Narasamma wife of Krishnamurthi —J. Debtor.

యేలంనోటీసు:- పై డిక్రీహోల్డరుకు చెందవలసిన బాకీకి గాను ప్రతివాదియొక్క యీ దిగువ కనుపరచిన స్థిరాస్థి పై కోర్టువారియెదుట 21–6–1957 తేదీన పగలు 10 గంటలనుండి యేలము వేయబడును అని తెలుపడమైనది.

అనంతపురం రి. డి. తాడిపత్రి సబ్ రి. డి. తాడిపత్రి తాలూకా బుక్కాపురం గ్రామములో వుండే.

	సర్వే నెం:		విస్తీ:		మతింపు:
(1)	పర్కాను; పుష్కి;	346-ఇ;	యె 3—46 సెంట్లు;	రూ. 1-15-0;	రూ. 200/-
(2)	,,	,, 13;	0—82	0-12-0;	200/-
(3)	,,	,, 19-బి;	0—30	0-8-0;	100/-
(4)	,,	,, 20/4;	0—53	0-14-0;	100/-

2 to 4 అయిటములు, జమీనులు, పూరాయున్ను, దాటిబావిలో 1/2భాగమున్ను.

—సంధ్యావందనం నారాయణరావు - వకీలు.

చైనాలో నామమాత్రంగావున్న వ్యవసాయ సహకార సంఘాల నిర్మాణంగాని, పనిజేసే విధానంగాని

స్వేచ్ఛాపూర్వకమూకాదు, ప్రజాస్వామికమూకాదు!

(3 పేజీ తరువాయి)

పేదబడిన ఇండిపోటులనబడిన 20 లక్షలమంది భూస్వాములేనని మనం సులభంగా గ్రహించవచ్చును.

చైనాలోకూడ చాలఎక్కువమంది భూస్వాములుండినమాట వాస్తవం. కాని మనమూహించే విధంగా వారందరూ యితరదేశాల్లో మాదిరి పెద్దపెద్ద భూస్వాములుకాదు. చైనా గ్రామీణ ప్రాంతంలో, వ్యవసాయంలో సేద్యగాండ్రను నియోగించడం, కౌలుకివ్వడం చాల అరుదు. చైనా ఉపప్రధాని తెంగ్ జూహుయ్ మాతో మాట్లాడుతూ, చైనాలో ఎక్కువమంది కూలీలను పెట్టుకోరనీ, వారి దృక్పథంలో భూస్వాములు, ధనికరైతులు అనిపిలువబడే లక్షలాది చిన్నచిన్న భూ ఖామందులను వ్యతిరేకంగా సాగిన హింసాయుత వుద్యమం ఆర్థిక విషయికత్యా, సమంజసమైనది కాదనీ చెప్పాడు.

మా సహచరులు, అక్కడి భూసంస్కరణల వివరాలు, లోతుపాతులలోకి పోదలచ లేదు. కాని చైనాలో అమలుజరిగిన భూసంస్కరణల విధానంవల్ల మొత్తం ప్రజల్లో ఏర్పడిన ప్రభావంయొక్క ఖచ్చితమైన స్వరూపమును వెలువరించుటకు పై జెప్పిన వివరాలను యివ్వడం అవసరమని మేమభిప్రాయపడ్డాము.

భూసంస్కరణలద్వారా కలిగిన హింస చెప్పుకోదగినంతగా రైతులను బాధించలేదనీ, అక్కడ సహకార సంఘాలు పనిచేస్తుండడంలో ఎట్టికష్టాలు బాధలు కనుపించలేదనీ మా సహచరులు అభిప్రాయపడ్డారు. మా స్వంత పరిశీలనలో అక్కడి వ్యవసాయ సహకార సంఘాలతీరు, పనిచేస్తున్న విధానం గురించి పై అభిప్రాయాన్ని పూర్తిగా త్రోసి వేస్తున్నాము.

సహకారోద్యమంలోని 'స్వేచ్ఛ'

మా దృక్పథాన్ని వివరించే ముందు, సహకారోద్యమాన్నిగురించి మా సహచరుల అభిప్రాయాల్లోని పరస్పర విరుద్ధమైన విషయాలను ఎత్తి చూపదలస్తున్నాము. చైనాలో ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించడం చాల కష్టమంటూ జెప్తూనే, మళ్లీ అక్కడి సహకారసంఘాల యభివృద్ధి స్వేచ్ఛాపూర్వకంగా జరుగుతున్నదన్నారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే హక్కులేనప్పుడు, స్వేచ్ఛాపూర్వకం అనే దానికి అర్థమే లేదు. ఇంకా నూటికి ఎనిమిదిమంది రైతులు సహకార సంఘాలలో చేరలేదని మా సహచరులు జెప్పారు. మేము చైనా వదలివెళ్లే సమయానికి నూటికి 96 మంది రైతులు సహకార సంఘాలలో చేరివున్నట్లు ప్రకటించిన విషయాన్ని; 1956 సంవత్సరాంతానికిగాని, 1957 సంవత్సర వసంతకాలానికిగానీ నూటికి నూరుమంది రైతులను సమష్టి వ్యవసాయంలో చేర్చడం సాధింపబడుతుందని జెప్పిన విషయాన్ని మా సహచరులు విస్మరించారు.

స్వేచ్ఛాపూర్వకం అని బహిరంగముగా చెప్పడానే ఆశయానికీ, ప్రతిచోటా ఏర్పరచబడిన సహకారసంఘాల సంఖ్యను నిర్బంధంగా నిర్ణయించడానికిగల స్పష్టమైన విరుద్ధతను మా సహచరులు గమనించలేక పోయారు. సహకార సంఘాల వెలుపలవుండి రైతులు స్వేచ్ఛ ననుభవించడం అర్థంలేనివిషయం. ఎందువల్లనంటే వ్యవసాయపంటల కొనుగోలుఅంతా ప్రభుత్వం గుత్తకు తీసుకోగా, వ్యక్తిగతంగావున్న రైతులపై ఆక్షేపకరమైన పన్నులను విధించడం; యింతపంటను యివ్వాలని నిర్దేశించడం; ముఖ్యమైన సరఫరాలను, అప్పలను రైతులకు లేకుండా జేస్తున్నప్పుడు, స్వేచ్ఛాపూర్వకంగా వ్యవసాయం జేయడానికి రైతులకు స్వేచ్ఛ వుందనడం కేవలం నమ్మరాని విషయం.

మెజారిటీ రిపోర్టును గురించి విమర్శనలు

చైనా వ్యవసాయ విధానమందు ప్రతి దశలోని మంచిని పొగడ్తూ మళ్లీ దానిని ఖండించడంలో మా సహచరుల దృక్పథాన్ని అర్థం చేసికోలేక పోతున్నాము. పరస్పర సహకారం, అధికోత్పత్తి,లోతుగాదున్నడం, పంటల ప్లానింగు, నేలకు అనుగుణ్యమైన పంటలు పండించుట, గనులు తీసి జేసినందువల్ల ఎక్కువ భూమి సాగులోకి రావడం వంటి మంచి విషయాలను పేర్కొంటూ, భూ ఖామందులకు, భూ పంపకం సంఘాలకు విభేదాలు వచ్చినవనీ, అందువల్ల ప్రాథమిక సహకార పద్ధతే మంచిదని, సంయుక్త యాజమాన్యం పద్ధతికంటే వేర్వేరుగా ప్లాట్లువుండి వాటిపై రైతుస్వామ్యం వుండడం మంచిదని జెప్పారు. ఒక దశనుండి మరొక దశను సూక్ష్మంగా పరిశీలించలేదనీ, అధికార దృక్పథాన్నే తీసుకున్నారనీ, తుదకు సమష్టి పద్ధతి మినహా సంతృప్తికరమైన విధానం కన్పించలేదనే అభిప్రాయానికి వచ్చారు.

లియాంగ్ సింగ్ సహకారసంఘంయొక్క అధ్యక్షుడు, పార్లమెంటుసభ్యుడు అయిన చాంగ్ యంగ్ - కాంగ్ ను మేము ప్రాథమిక సహకారసంఘంనుండి వున్నత సహకారసంఘం (సమష్టి వ్యవసాయక్షేత్రం)లోకి మారవలసిన అవసర మేమిటని ప్రశ్నించాము. వున్నత సహకార వ్యవసాయ సంఘంలోవుండే సౌకర్యాలన్నీ ప్రాథమిక సంఘములోగూడా వున్నాయని అతనికి నచ్చజెప్పినప్పటికీ మాకు తలప్రాణం తోకకొచ్చింది. కాని మాప్రశ్నకు అతను సంతృప్తికరంగా జవాబివ్వలేదు. భూమి పైన మమకారం పోతుందనే భయంతో ట్రాక్టర్లతో దున్నుటను రైతులు వ్యతిరేకించి తమహద్దులను చిహ్నలుగా కొయ్యలను నాటారని జెప్పారు. అట్లాగైతే రైతులు లోయర్ గ్రేడు సహకార సంఘాన్నుండి హైయర్ గ్రేడ్ సహకార సంఘంలోకి స్వేచ్ఛా పూర్వకంగా ఎట్లా వెళ్లారని మళ్ళీ ప్రశ్నిస్తే సమాధానం జెప్పలేక పోయాడు.

చైనా వారికంటే మిన్నగా మా సహచరులు, సహకార వ్యవసాయంలో "స్వేచ్ఛా పూర్వకత్వము"ను ఎట్లా కనుగొనిరో మాకు ఆశ్చర్యం గొల్పుతున్నది. మాతో సంభాషిస్తూ మంత్రి శ్రీ లియావో యీ క్రింది విషయాల నంగీకరించాడు:

"మా కార్యక్రమాన్ని రైతులను బలవంతపెట్టలేదని నే ననను. ధనిక రైతుకు తన భూమిని అట్లే వుంచుకోవాలని ఆశ. కాబట్టి సహకార సంఘంలో చేరుతాడు. భూస్వాములను ఏర పాటుచ్యుడం మానివున్నాడు కదా! అందువల్ల తనకూ ఆకేగతి పడుతుందని అతనికి భయంవుండి. ధనిక రైతులు, భూస్వాములు, పెట్టుబడిదారుల విషయంలో వారికి బోధించి లోబరచు కోవడం సాధ్యం కాదు. యీవర్గం కేవలం బలవంతంతో లొంగేదిగాదు." ఈవిషయంపై మరికొంత వివరీకరణకై ఒత్తిడిచేయగా మంత్రి లియావో యిలా అన్నాడు. "మాకు, మా మిత్రుని దృక్పథానికి యీ విషయంలో కొంత తేడా వున్నది. అందువల్ల దీనిమీద యింకనూ చర్చ అనవసర మనుకుంటాను."

మా దృష్టిలో చైనాలో నామమాత్రంగావున్న వ్యవసాయ సహకార సంఘాల నిర్మాణంగాని, అవి పనిజేసే విధానంగాని స్వేచ్ఛాపూర్వకమూకాదు, అంతకుముందు ప్రజాస్వామికమూకాదు. కార్యవర్గ, యితర అధికార వర్గం ఎన్నిక ప్రజాస్వామికంకాదు. కమ్యూనిస్టు పార్టీ ప్రతిపాదించే వారినే వీరు ఎన్నుకుంటారు. ఏ సహకారసంఘము, ఎక్కడ, ఎప్పుడు, ఎట్లా, ఎంతెంతవిస్తీర్ణాలు చల్లాలో, పండినపంట ఎంతెంతకు విక్రయించాలో, ఆ విక్రయ విధానం ఎలా జరగాలో అంతా ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.

చైనా వ్యవసాయ నిర్వహణ పద్ధతిని సహచరులు తెగపొగిడారు. కాని యీ పద్ధతిని చైనాలో వలె, తుచ తప్పకుండా అనుసరిస్తే రైతులు తమకు తాముగా నడిచేయంత్రాలుగా మారెదరు. వ్యవసాయంలో అత్యున్నత గుణ విశేషంగల స్వేచ్ఛ (Spontaneity) లేకుండాపోతుంది. చైనాలో కనిపెట్టబడిన యీవ్యవసాయనిర్వహణ పద్ధతి, పెట్టుబడిదారీ విధానంలోని 'పనినిబట్టి కూలి' పద్ధతికంటే అధ్వాన్నమైనది. ఎందువల్లనంటే, నిర్దేశించిన పనిని పూర్తిచేయకుంటే, దానికితగినట్లు కూలి తగ్గడమేగాకుండా, తక్కువపని జేసినందుకు శిక్షనుగూడా అనుభవించి తీరవలసివుంటుంది. ఈకఠిన విధానంక్రింద రైతుకు స్వేచ్ఛ వున్నదంటే మేము వూహించలేకున్నాము.

ముఖ్య సమస్యలు

అసలుప్రధానవిషయాన్ని పరిశీలించుదాం. గడచిన కొన్ని సంవత్సరాలలో చైనాలో అధిక వ్యవసాయోత్పత్తికి సహకారసంఘాలు ఎంతవరకు తోడ్పడ్డాయి? వ్యవసాయం సహకారమయం చేయడంవల్లనే అధికోత్పత్తి జరిగిందని వూహించడం సరికాదు. అధికోత్పత్తి జరగలేదని మేమనడంలేదు. చైనాలో లెక్కల వివరాలు అసంతృప్తికరంగావున్నందున యీ అధికోత్పత్తి ఎలాజరిగిందో చెప్పడంకష్టం. యీ అధికోత్పత్తికి అనేక కారణాలున్నాయని మాభావం. కొన్ని దశాబ్దాల తర్వాత కదా, 1949లో చైనాలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడ్డది. దీనితోడు, సాంకేతిక సలహాలు, అధునాతన పద్ధతులు, అదనపు నీటి వసతులు, మంచివిత్తనాలు, వ్యవసాయ సాధనాల వాడకం, మేలైన పంటల రక్షణ పద్ధతులు అవలంబించబట్టి, వ్యవసాయోత్పత్తిలో వాటి ప్రభావం ఏర్పడ్డది. రైతుకు అధికోత్పత్తిలో అనక్తి పుట్టించగలందులకు లాభకరమైన వ్యవస్థాపూర్వక ఏర్పాట్లు అవసరమే. కాని అధికోత్పత్తిని సాధించేందుకు అట్టి వ్యవస్థాపూర్వక ఏర్పాటు, సమష్టి వ్యవసాయ విధానంగా వుండనవసరం లేదని మా విశ్వాసం. అట్లాగాకుండా కుటుంబ వ్యవసాయ విధానంలో అధికోత్పత్తి ప్రత్యక్షంగా రైతులకు లాభిస్తుంది. సహకార విధానంవల్లనే 1954–1956 సంవత్సరాల మధ్య వ్యవసాయ అధికోత్పత్తి జరిగిందనే మా సహచరుల అభిప్రాయాలను మేమంగీకరించజాలము.

మొత్తంమీద సాధారణంగా భారత కర్షకునికంటే, చైనారైతు మిక్కిలి సమర్థుడు, కష్టజీవి. అక్కడ పశువులు దాదాపు కనపించవు. బరువు పనులను మనుష్యులే చేస్తారు. పశువులవలె మైళ్ళకొలదీ రైతులే బరువుజేసిన బండ్లు లాగడం మేము చూచాము. వారు చాల ఎక్కువగా ఎరువులేసి, భూమిని సారవంతం చేస్తారు. యిది సమష్టి వ్యవసాయంవల్ల కొత్తగా ఏర్పడిన మంచిలక్షణాలని మేమనుకోము. చైనీయులు వ్యవసాయ వుత్పత్తిలో బ్రహ్మాండమైన అభివృద్ధి సాధిస్తున్నారు. అధికోత్పత్తిని సాధించడానికి సమష్టి వ్యవసాయ పద్ధతుల ననుసరించంలేదు. కాని వారి రాజకీయ సిద్ధాంతావసరాల కోసమే వారలా చేస్తున్నారు.

దీనిని ముగించేముందు చైనా రైతాంగం జీవనస్థాయిని గురించి కొంత చెప్పవలసివుంది. వారి జీవిత పరిమాణం యింకా చాలతక్కువే. కాని అది త్వరగా అభివృద్ధి చెందగలదని మాత్రం సాహసించి చెప్పగలం. జీవితావసర వస్తువులు చాలక రైతులు నానాబాధలు పడుచున్నారు. గ్రామాల్లోనూ, పట్టణాల్లోకూడ ఆ వస్తువుల నిల్వలు చాల తక్కువగా వున్నాయి. గ్రామాల్లో ముఖ్య వసతులు లేనేలేవు. మంచినీటి సరఫరా చాల అనారోగ్యకరంగా వుంది. రోడ్లు బహుకొద్దే; వున్నవికూడా చాల అధ్వాన్నమైనస్థితిలోవున్నాయి. వాటి నిర్వహణ సరిగాలేదు. సర్వసాధారణంగా ఇండియాలో కనుపించే చక్కనిసౌకర్యాలఖ్యవాలు అక్కడ కలవు. వైద్యాలయాలు చాల తక్కువగాను, ఎంతో దూరానవున్నాయి. విద్యగాని, వైద్య చికిత్సగాని ఉచితంగా లభించవు. ఒక పార్కులో విశ్రమించాలన్నా, రుసుం చెల్లించాల్సిందే. మనదేశంలో జాతీయ విస్తరణ, సామూహిక వికాస కేంద్రాలలో కనుపించే సాంఘిక చైతన్యం అక్కడ కనుపించదు. ఈ విషయాలను మనం ముఖ్యమైనవిగా పరిగణించవలసి వుంది. ఈ రంగాలలో చైనా వారికంటే మనమే ఎక్కువ అభివృద్ధిని పొందామని మే మభిప్రాయ పడుచున్నాము.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 371 of 1956.

సి. దీనదయాళు —వాది.

సి. సూర్యనారాయణరావు —ప్రతివాది.

యీ నెంబరు ప్రతివాదికి హాజరునిమిత్తం 26—4—57 తేది పగలు 10 గం॥కు వాయిదా వేయబడివున్నది. గనుక ప్రతివాదిగాని, వారి వకీలుగారి ద్వారా హాజరై సంజాయిషీ యిచ్చుకోవలసినది.

—వై. రామారావు - వాదిఅడ్వకేటు.

'ఆంధ్రప్రభ' సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, 'మెయిల్' పత్రిక సహాయసంపాదకులు శ్రీ కప్పగంతుల సత్యనారాయణగార్లను 2 తేది 'జమీన్ రైతు' తేనీటివిందు గావించినప్పటి చిత్రం. చిత్రంలో కుడివైపు మొదటివారు శ్రీ సత్యనారాయణగారు, రెండవవారు శ్రీ నార్ల.

విదేశాలలో పత్రికలు-పాఠకులు

నెల్లూరులో శ్రీ నార్లగారి వుపన్యాసం

గతవారం "జనవాణి" పత్రికను ప్రారంభిస్తూ శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారిట్లనిరి:

"20 ఏండ్లు పత్రికా రచయితగా పని చేశాను. విదేశాలలో—ఇంగ్లాండు, ఫ్రాన్సు, జర్మనీ, అమెరికాదేశాలలో—పత్రికల నిర్వహణను చూచాను. మన కు వారికీ ఎంతో తేడావుంది. వారికి మంచి సాధనాసంపత్తి వుంది. కనీసం 20 సం॥ల్లో మన దేశంలో ప్రజల జీవనస్థాయి పెరిగినప్పుడు మన పత్రికలకు కూడా ఎక్కువ ప్రోత్సాహం లభించగలదు.

"ఈనాడు తగినంత పెట్టుబడిలేనిదే పత్రికను నిర్వహించడం కష్టం. 1920—లో రు. 5 వేలతో దినపత్రిక ప్రారంభింపబడెను. 1930లో రు. 100/- లతో శ్రీ కప్పగంతుల సత్యనారాయణగారు మాసపత్రిక ప్రారంభించారు. కాని నేడు దినపత్రిక ప్రారంభింపబడుటకు కనీసం రు. 15 లక్షలు అవసరం. దిన, వారపత్రికలు పెట్టేవారు కనీసం రెండేండ్లు పూర్తినష్టాన్ని భరించుటకు సిద్ధపడి దిగాల.

"గ్రేట్ బ్రిటన్‌లో చిన్నపట్టణాల్లో కూడ దినపత్రికలు వెలువడుతున్నవి. ఒక్క—ఆక్స్‌ఫర్డు (నెల్లూరుకంటె చిన్న పట్నం) లోనే నాలుగు దినపత్రికలున్నవి. వాటిలో స్థానిక విషయాలకే ఎక్కువ ప్రాధాన్యం యిస్తారు. లండన్ నుంచి వెలువడే పత్రికలలో దేశమంతా ఆకర్షించేవార్తలకు ప్రాధాన్యమిస్తారు. ఇంగ్లండులోవలె మనకూ యీ తేడా అవసరమని నా అభిప్రాయం. మన దినపత్రికలలో స్థానిక వార్తలను తగ్గించి, ముఖ్యవార్తలకు దాని పూర్వ చరిత్రతో ప్రాధాన్యమివ్వాలె. మన జర్నలిజంలో బెదరింపుల దశ దాటి పోయినప్పుడు గాని మన దినవార పత్రికలను ఉపయోగకరంగాచేయుడానికి వీలుండదు. ఈ చిక్కులు తొలగాలంటే, స్థానిక దిన, వారపత్రికలు, అభివృద్ధికావాలి. ఈలాంటి మార్పు అత్యంతవసరం. రమణయ్యగారు('జనవాణి' సంపాదకుడు) తన పత్రికను రాష్ట్రవార పత్రికగానా లేక స్థానిక వారపత్రికగా నడుపదలచుకున్నాడో ముందు నిర్ణయించుకోవాల. పత్రికలో రమణయ్య రాష్ట్రవార్తలకు నూటికి అరవై పాళ్లు, స్థానిక వార్తలకు నూటికి నలభైపాళ్ళు స్పేస్ కేటాయిస్తే బాగుంటుంది. దీనిలో మోసముందనే ప్రకటనలను అంగీకరించవద్దు. ఎడిటోరియల్ పాలసీ విషయంలో వ్యక్తి, ముఠా అనే భేద భావానికి ఆస్కారం లేకుండా చేయడం సంతోషకరం. ఆంధ్ర రాజకీయరంగంలో ప్రతి రాజకీయ నాయకుడిచేత తిట్లుతిన్నాను. ఈ వాడు విమర్శింపబడిన వ్యక్తిని, ఆరు నెలల తర్వాత సమర్థించాల్సివస్తే యీ యవకు చేయితడి అయిందనేస్తారు. రాజకీయ సమస్యలు యీనాడు వుంటాయి, రేపు పోతాయి. వ్యక్తిగత సమస్యలలో, స్వార్థదృష్టి లేకుండా, ఆత్మ పరీక్ష చేసుకొని విస్మరించడంగాని సహరించడంగాని జేయాల. పొగడ్తలకు ఉబ్బి పోకపోతే, దూషణల వల్ల బాధవుండదు. వీలైనంత వరకు ఇంగ్లీషుపదాలు వాడుట మానెయ్యాలి. నా యిరువదేండ్ల జర్నలిజం అనుభవంతో యీ సూచనలు చేసాను."

తర్వాత నెల్లూరుతో తన పరిచయాన్ని వివరిస్తూ, నెల్లూరులో శ్రీ వెంకట్రామానాయుడు, శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డి గారలు తనకు చాలా కాలంగా మిత్రులుగా వున్నారని చెప్పారు. ఆంధ్రరాష్ట్ర రాజకీయ రంగంలో నెల్లూరు ప్రసిద్ధి కెక్కినదనీ, సారస్వత నాటకరంగాల్లో వాసిగన్నదని, అన్నివిధాలా నెల్లూరువారికి మంచి సాంప్రదాయాలు నెలకొనియున్నవనీ, వాటికోపరం తవుదుకో నక్కరలేదనీ, కావున రమణయ్య తన పత్రికలో మంచి సాంప్రదాయాలు నెలకొల్పగలరని ఆశిస్తున్నాననన్నారు. ఈ పత్రిక త్వరగా వృద్ధిలోకి రావాలని, యావదాంధ్ర విఖ్యాతిని బొందాలని ఆశీర్వదించారు.

తర్వాత మెయిల్ పత్రిక ఉపసంపాదకులు శ్రీ కప్పగంతుల సత్యనారాయణగారు పత్రికను ఆశీర్వదిస్తూ, స్థానిక పత్రికలు స్థానిక వార్తలకు ప్రాధాన్య మిచ్చినప్పుడే ప్రజాభిమానం పొందగలవనీ, ఈ 'జనవాణి' పత్రిక గూడ అన్ని వర్గాలకు, అన్ని అభిప్రాయాలకు అవకాశ మివ్వాలని కోరారు.

జమీన్ రైతు పత్రిక మేనేజింగ్ ఎడిటరు శ్రీ వెంకట్రామానాయుడుగారు పత్రికాధిపతులు సాధక బాధకాలను పాలింగా వివరించి పాఠకులు పత్రికలకు సహాయ పడాలనిరి.

మందాకిని పత్రిక సంపాదకులు శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డితన అనుభవాలనువివరిస్తూ, వాస్తవికతకే పత్రికల్లో ప్రాధాన్యమివ్వాలన్నారు.

శ్రీ గంగా రమణయ్య తన పత్రిక ఆదర్శమును వివరించిరి. అందరికీ కృతజ్ఞతా వందనము లర్పించిరి.

విదేశ పత్రికలు

తన గౌరవార్థం 'జమీన్ రైతు' చేసిన విందు సందర్భంలో, శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు విదేశాలలో పత్రికల పాఠకుల అభిరుచిగూర్చి వివరించారు.

"సెక్సు, నేరములకు సంబంధించిన వార్తలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి, పాఠకులకు ఆసక్తిని కలుగజేసి, తద్వారా ఆ పత్రికలు తమ అమ్మకాన్ని పెంపొందించుకొంటున్నవి. సెక్సు, నేరముల వార్తలు గాకుండా, విజ్ఞానయుతమైన వార్తలను అందించే పత్రికలు చాలా అరుదు. ఈ దృష్టితో చూచినప్పుడు, భారతదేశంలోని పత్రికల అంతస్తు చాల హెచ్చుగా వున్నదని చెప్పవలసి వుంటుంది" అన్నారు నార్ల.

"ఆ దేశాల్లో పాఠకులుగూడా, వార్తలను తెలుసుకోవాలనే కుతూహలంతో గాక, క్రీడలు, సినిమా మున్నగు వాటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనుటకు మాత్రం పత్రికలను కొంటున్నారు.

"అదీగాక, విదేశీ వార్తలకు ఇంగ్లండు వగైరా విదేశపత్రికల్లో చాల కొద్ది ప్రాధాన్యమివ్వబడుతుంది. వారానికొకసారో ఎప్పుడో చాల తక్కువగా ఈ వార్తలు ప్రకటించడం జరుగుతుంది. మనదేశంలో అన్ని దేశాలకు సంబంధించినవార్తలు ఎక్కువ ప్రాధాన్యతతో ప్రకటింపబడుతున్నవి. అందువల్లనే బ్రిటిష్ ప్రజలకు ప్రపంచవిజ్ఞానం చాల తక్కువగా వుంటుంది. మనదేశంలో సామాన్య పాఠకుడు గూడా ఏదేశంలో ఏమి జరుగుతున్నది చెప్పగలుగుతాడు.

మనదేశంలో పత్రికలు, పై దేశాల్లోలాగ యింకా లైంగిక, నేరవిషయాలకే ప్రాధాన్యమిచ్చి, ధనార్జనకు గడంగే స్థితికి దిగజారలేదు." అని వెంకటేశ్వరరావుగారు వుపన్యసించారు.

భ్రష్టు చేయబడిన పత్రికలు ఎక్కడా లేవని, ఇంగ్లండులో "లండన్ టైమ్సు", ఇక్కడ "జమీన్ రైతు" కనబడుతున్నవని శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు అన్నారు.

—మా. వి.

పాతపుస్తకాలకు-కొత్తపుస్తకాలు
మావద్దవుండే పాతపుస్తకాలు రూపద్దయిస్తే పరిశుద్ధముగా వైండుచేసి కొత్త పుస్తకాలవలె తయారుచేసి యిస్తాము.
—మేనేజరు—జమీన్ రైతు.

పసిరికలు-
-కామెర్లు
భయపడ పనిలేదు
★
డాక్టరు ఏ. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

అందాన్ని - ఆనందాన్ని
రెంటినీ యివ్వగలరు

గుండాల వెంకటసుబ్బారెడ్డి&సన్సు
నగలవర్తకులు
చిన్నబజారు-నెల్లూరు

పక్షవాతమునకు
PARALYSISCURE (Regd.)
(Trade Mark No. 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి నుండి మిమ్ముల విముక్తి చేస్తుంది. రిగులుపడవలదు. వారంమందు 8—12.—0
డా॥ బొమ్మా జితేంద్ర
(బొమ్మా కేశవులు కుమారులు)
నెల్లూరు

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణిపిపో
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, కుదురువాతం, చప్పు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధమునే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతవరకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాతస్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

ఆస్‌బెస్టాస్ సిమెంటు రేకులు
~~~~ టింబరు ~~~~
మావద్ద అన్నిసైజులలోను శ్రేష్ఠమైనవి - మిక్కిలి గట్టిదనమైనవి లభింపగలవు.
——— ప్రాకిస్టు ———
వాకిచర్ల వీరయ్యశెట్టి
సంతపేట ఫోన్ : 143. నెల్లూరు
~~~~

గూడూరు వార్తలు

★ మా విలేకరి ★ ★

గ్రామోద్యోగుల సమ్మె సంకల్పం

తాలూకా గ్రామోద్యోగుల సమావేశం 11 తేది సరస్వతీ టాకీసులో శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

క్రొత్తగా అమలు జరుపవలసిన శిస్తుల మార్పులను సెటిల్మెంటు రిజిస్టరులో ప్రభుత్వ సిబ్బందిచే చేయించవలసిందని; పున్నర్వ్యవస్థ స్వల్పంకాబట్టి జమాబందిలోగా యీ లెక్క-లను పూర్తిచేసి యివ్వలేమని—

పనికితగిన ప్రతిఫలంకాదు కాబట్టి, సర్ చార్జిలెక్కలకు ప్రభుత్వం యిస్తానన్న మొత్తము కిరణాలు తీసుకోగూడదని. విద్య, వైద్య, ప్రయాణ సౌకర్యాలు, జీతాలకు సంబంధించి తీర్మానాలు గావించబడినవి.

132 మంది సభ్యులకుగా 106 మంది యీ సమావేశంలో పాల్గొన్నారు.

రాయబారం

లెక్క-లలో క్రొత్త మార్పులను చేయుటకు జమాబందిని మే నెలాఖరువరకు వాయిదా వేయవలసిందని; ప్రత్యేక సిబ్బందిని నియమించి లెక్క-లమార్పులు గావించవలసిందని. 11 తేది శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి నాయకత్వాన ఒక రాయబారవర్గం నెల్లూరులో కలెక్టరును కలుసుకొని చెప్పుకున్నారని; జమాబంది 10 రోజులు వాయిదా వేయగలనుగాని, మే వరకువాయిదా వేయలేనని, అధికంగాసిబ్బందిని నియమించలేమని కలెక్టరుగారు సమాధానమిచ్చారని తెలుస్తున్నది. దానిపై గూడూరు తాలూకాలోని గ్రామోద్యోగులు రాష్ట్ర సంఘంతో సంప్రతించి, వారి ఆదేశానుసారం ముందు కార్యక్రమాన్ని నిర్ణయించుకొనుటను తీర్మానించుకున్నట్టుగూడా తెలుస్తున్నది. సమ్మె చేయాలనే దృఢసంకల్పం వీరిలో కన్పిస్తుంది.

* * *

పురమందిరం దాత

టవున్ లో పురమందిరం నిర్మించి యిచ్చుటకు అయాచితంగా ముందుకు వచ్చిన శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డిగారిని అభినందిస్తూ, వెంటనే యీ నిర్మాణానికి తగిన చర్యలను తీసుకోవలసిందిగా కమీషనరును కోరుతూ, సదరు పురమందిరమును మార్కెటుకు తూర్పుదింగావుండు ప్రదేశంలో నిర్మించవలసినట్లు నిర్ణయిస్తూ, ఆ స్థలంలో పురమందిర నిర్మాణానికి ప్రభుత్వానుమతిని అభ్యర్థిస్తూ, 9 తేది సిద్దయ్యనాయుడుగారి మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

నెల్లూరులో స్వర్గీయ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారిలాగా, గూడూరులో శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డిగారి పేరు చిరస్థాయిగా విరాజిల్లగలదు.

* * *

మైనింగు ఇన్ స్టిట్యూటు

ప్రభుత్వం తలపెట్టియుండు నాన్ గెజిటెడ్ మైనింగు ఇన్ స్టిట్యూట్ ను మైకా, క్వార్ట్జ్, ఫెల్స్ఫార్, బెరైటీస్ మున్నగు ఖనిజోత్పత్తి కేంద్రమైన గూడూరులో నెలకొల్పవలసిందిగాగూడా మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

*

మద్యనిషేధం కేసులు-శిక్షలు

గతవారం ముగ్గురువ్యక్తులు చెన్నూరు నుండి జట్కా బండిలో, మోటారు, సైకిల్ ట్యూబులలో 38 గాలన్ల కాపుదుసారాయిని పుచ్చుకొని వస్తుండగా యస్. ఐ. అప్పారావుగారు పై ముగ్గురిని అరెస్టుచేస్తూ, సారా ట్యూబులతోగూడా జట్కాబండినిగూడా స్వాధీనపరచుకున్నారు.

* * *

సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీ బి. రామచంద్రారెడ్డిగారు తన బృందంతో 5 తేది తిక్కవరం గ్రామంమీద మద్యనిషేధపు దాడిజరిపి, దువ్వూరు రామమ్మ అను ఆమెవద్ద మొత్తం 90 తులాల గంజాయిని పట్టుకొని, ఆమెపై కేసుపెట్టగా, హనుమంతరావుగారి కోర్టు ఆమెకు 300 రూపాయల జరిమానా, కట్టకుంటే ఆరునెలల కఠినశిక్ష విధించింది.

* * *

గత డిసెంబరులో సారాయిని రవాణా చేస్తున్న ఒక కారును పట్టుకున్న సందర్భంలో పెట్టబడిన కేసు విచారణజరిగి; ఆ కారు డ్రైవరు, క్లీనరు నిర్దోషులని వదిలివేస్తూ, తక్కిన 5 మందికి తలా 100 రూపాయల జరిమానా వడ్డించబడింది.

* * *

సంస్కృతీ సమ్మేళనం

సర్వసభ్య సమావేశం శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. సమ్మేళనం తృతీయ వార్షికోత్సవం జూన్ 7, 8, 9 తేదులలో జరుపుటకు తీర్మానించబడింది. ఈ సందర్భంలో జరుగు నాటకోత్సవాలలో నెల్లూరు, చిత్తూరు, జిల్లాలేగాక, గుంటూరు కృష్ణ జిల్లాలుగూడా పాల్గొనే అవకాశం కలుగజేస్తూగూడా తీర్మానించబడింది. నాటక పోటీలకు సంబంధించిన వివరాలకు కార్యదర్శి, సంస్కృతి సమ్మేళనం, గూడూరు కు వ్రాయండి.

* * *

నయాపైసే నహీహై!

3 తేది విడుదలచేసిన క్రొత్త నాణాలు 5 తేదికి అయిపోయినవి. కారణం విచారిస్తే షుమారు లక్షమంది జనాభాగల యీ తాలూకా ఖజానాకు 2 వేల రూపాయల విలువ జేసే దశాంశ నాణాలుమాత్రం యిచ్చినట్లు తెలిసింది. అందులోగూడా 5 నయాపైసల నాణెం యిక్కడకురాలేదు. దాని ముక్కు-ముఖం ఎట్లావుంటేదిగూడా గూడూరు ప్రజలు చూడలేదు. క్రొత్తనాణాలు రాకతో, పోస్టు కార్డులు కవర్లు, వార్తాపత్రికలు, హోటల్ రేట్లుపెరిగి, నయాపైసలు లేనందున, ప్రజలు ఎంతో నష్టపడడం జరుగుతున్నది. ఇక్క-డ ఖజానాకు నాణాల కొరత సర్దుబాటులేదు. కాలణా పొందుతుండిన గిన్నెలు విలువ తగ్గిన నయాపైసను కలిపిస్తున్నారు. లేదట తక్కు-వుంటే పాతనాణాలు అన్నింటిని మూడు మాసాలలోగా పూర్తిగా తీసివేసి, క్రొత్త నాణాలు చెలామణిలో పెట్టకుంటే, ప్రజలు నష్టానికి గురిగాక తప్పదు.

మనదేశం

(4 వ పేజి తరువాయి)

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వఆవతరణ సందర్భంలో దేశం లో పలుప్రాంతాలలో "జయజయ కేరళధాత్రి! నవభారత జనభాగ్య విధాత్రి!" అంటూ ఊరేగింపులూ - ఉత్సవాలూ - సభలూ - వేడుకలూ జరపడం సమంజసంగాలేదు. యెందుచేతనంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు అధికారానికి వస్తుంటాయి, తర్వాత అంతరించి పోతుండడం సహజం. ఆ దృష్ట్యా గెలిచినపార్టీలన్నీ విజయోత్సవాలు జరుపుకోనవసరంలేదు, కేవలం దానిని తమ రాజకీయ స్వార్థంకోసం వినియోగించ దలచుకోవాలనుకుంటే తప్పు. విజయోత్సవాల సందర్భంలో కమ్యూనిస్టుల శాంతి ప్రవచనాలతోపాటు, బెదరింపులను కూడ శ్రద్ధగా పరిశీలించదగియున్నవి. బొంబయిలో మాట్లాడుతూ తమ పార్టీకి అవరోధాలు కల్పించవద్దని హెచ్చరిస్తూ, కాంగ్రెసు నాయకులు తమపై కుట్రచేస్తున్నారనీ కాంగ్రేడ్ డాంగేవాపోతే, ఆడ్డంకులు కల్పిస్తే సాయుధ పోరాటాన్ని కొనసాగిస్తామని కామ్రేడ్ రణదివే, నెల్లూరులో ప్రసంగిస్తూ తమకడ్డంకులు కల్పిస్తే మళ్లీ రక్తపాతానికి వెనుదీయమని శ్రీ సుందరయ్య మాట్లాడటం జూస్తే కమ్యూనిస్టులు ప్రజాసేవకోసం పరిపాలించబోవడం లేదనీ, ఏవో కుట్రలను కేరళలో ప్రయోగం చేయబోతున్నారని స్పష్టమౌతున్నదికదా. కేంద్రంతో విభేదించదానికి రాష్ట్రానికి అధికారం వుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చెప్పడంలో కేరళలో కమ్యూనిస్టులు సాఫీగా పాలించబోరనేది సుస్పష్టం.

◆ ◆ ◆

జారింగ్ రాయబారం

కాశ్మీరు సమస్యపై యిండియా పాకిస్తాన్ లలో ఐక్యరాజ్య సమితి ప్రతినిధి శ్రీ జారింగ్ రాయబారాలు ముగిసినవి. త్వరలో జారింగ్ తన నివేదికను సిద్ధపరచి భద్రతా సంఘానికి సమర్పించబోతున్నారు. జారింగ్ నివేదిక కోసం ప్రపంచమంతా ఎదురుచూస్తున్నది. ఉభయపక్షముల వాదనలను విన్నారు కాబట్టి జారింగ్ నివేదిక నిష్పక్షపాతంగా వుండగలదని ఆశించబడుతున్నది. కాశ్మీరు విషయములో తానిదివరకు చేసిన వాగ్దానాలను పాలించడానికి ఇండియా సిద్ధమేగనీ, అయితే కాశ్మీరుపై దురాక్రమణజేసిన పాకిస్తాన్ ముందు అక్కడనుంచి వైదొలగాలనీ, కాశ్మీరుపై ఇండియాకు గల సర్వ స్వతంత్రాధికారాన్ని గుర్తించాలనీ శ్రీ జారింగ్ కు ఇండియా ప్రభుత్వం విశదంచేయడం సముచితంగావుంది. గడచిన తొమ్మిది సంవత్సరాలలో అప్పటి పరిస్థితులనుబట్టి యిండియా ప్లెబిసైట్ కు అభ్యంతరం తెల్పియుండక పోవచ్చు. కాని ఆటుతర్వాత ప్రపంచ రాజ్యాలలో యిండియాపై పాకిస్తాన్ దుష్ప్రచారం చేయడం వల్లనేమి, విదేశ రాజ్యాలతో సైనిక ఒడంబడికలు చేసుకొని యిండియాపై యుద్ధానికి సమాయత్తమౌతుండడం వల్లనేమి పాకిస్తానుపట్ల యిండియా తన పూర్వవైఖరిని మార్చుకోవలసి వచ్చింది. అంతమాత్రాన కాశ్మీర్ వివాదానికి సంబంధించిన మూలసూత్రాలకు విఘాతం ఏర్పడలేదు. ఈ విషయాన్ని జారింగ్ విస్మరించనప్పుడే, యిండియా పాకిస్తానుమధ్య పూర్తి పరిష్కారానికి దోహదం గాకపోయినా, ఇరుకురాజ్యాల మధ్య ముమ్మందు ప్రమాదానికి అనుకూల వాతావరణాన్ని సృష్టించడానికైనా తోడ్పడితే, జారింగ్ రాయబారం సఫలమైనట్లే భావించవచ్చును.

యిల్లు అమ్మబడును

గూడూరు - మాలవ్యా నగరములో అన్ని వసతులు కలిగిన మిద్దెయిల్లు విక్రయించబడును.

వివరములకు:-

డి. నారాయణరావు,

మాలవ్యానగర్ - గూడూరు.

నోటీసు

నెల్లూరు తాలూకా నారికేళపల్లి మజరా దమాయపాళెం కాపురస్తుడు సన్నారెడ్డి సుబ్బారెడ్డి ఇందుమూలకముగా తెలియపర్చడమేమనగా:- నాకు పై గ్రామంలో యం 4-0 సెంట్లు మాగాణిభూమి వున్నది. యిదిగాక యం 1-55 ట్లకు విక్రయానికి అడ్వాన్సు ఇచ్చియున్నాను. యీ భూమిన్ని నా పేరుతో రిజిస్టరు కాబోవుచున్నది. నాకు 3 గురు కొమార్లు వున్నారు. (1) సన్నారెడ్డి వెంకటశేషారెడ్డి (2) సన్నారెడ్డి సుబ్బరామిరెడ్డి (3) సన్నారెడ్డి దశరథరామిరెడ్డి - కొమార్తెలు ముగ్గురు వున్నారు. (1) దేవారెడ్డి శ్రీదేవమ్మ (2) ఇసనాక సుబ్బమ్మ (3) సన్నారెడ్డి రమణమ్మ వున్నారు. 1, 2 కొమార్తెలకు వివాహం అయినది. 3.వ కుమార్తెకు వివాహం కాలేదు. పై ఆస్థి యావత్తు నా స్వార్జితము. యితరులకు ఏలాటి హక్కు-న్ను లేదు. ఇట్లుండుటలో నా పెద్దకుమారుడు వెంకటశేషారెడ్డి లోకులవద్ద తనకు ఆస్థివున్నదని చెప్పుచూ అప్పులు మోసవిధంగా తెస్తూ గుర్రలఅంగడిపెట్టి దానివల్ల వ్యాపారం సాగించుచున్నాడు. యీ వ్యాపారంతో నాకు ఏలాటి సంబంధమున్నూ, అతని అప్పులతో ఏలాటి సంబంధమున్నూ లేదు. ఇతను ఎచ్చటగాని అప్పులు తెచ్చివున్న అవి నన్ను బాధించవనిన్ని, యికమీదట యెవరు అప్పులు యిచ్చినా, అతని జవాబుదారీమీద యివ్వవలసివున్నదనిన్ని యిందుమూలకముగా తెలుపుచున్నాను.

— సన్నారెడ్డి సుబ్బారెడ్డి

కర్నూలు జిల్లాకోర్టులో

O. P. No. 16 of 1957.

మేడికొండ చంద్రాయుడు —అర్జీదారు.

బాసము అక్క-మ్మ వగైరా — రెస్పాండెంట్లు.

కోవెలకుంట్ల తాలూకా పెద్దకొత్తకర్ల గ్రామంలో (1) బాసం రామకొండయ్య (2) బాసం రామక్క- అను మైనర్లవిషయంలో, మైనర్లకు గార్డియన్ గా వుండుటకున్నూ మైనర్ల ఆస్తుల విషయంలో కలెక్టరుగాను అర్జీదారుడు వుండుటకు పై అర్జీని దాఖలుచేయగా అందు పైన పై కోర్టువారు ఏర్పాటుచేస్తూ నోటీసుగాను 25-4-57 తేదికి వాయిదా వేసినారు. గనుక ఆక్షేపణలున్నవారు ఆరోజు పగలు 11 గం॥కు పై కోర్టుకుహాజరై తెల్పుకోనేది.

—యం. ఆర్. పేట్టీరులు-అర్జీదారుఅడ్వకేటు.

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో

O. S. 392 of 43. E. P. 302 of 55.

చల్ల కృష్ణమూర్తి ... —వాది.

సడగాన చిన్నవాడువగైరా —J. D. S.

యీ డెంబరు అసలు మొత్తం వగైరా వసూలుచేయు నిమిత్తం 2nd J. D. సడగాన చిన్నవాడుగా నరసన్నపేట సబు డి. వారి ఇలాకా మార్కొండపురం గ్రామంలోని పాలు 1.కి రూ. 5-18-6 లు శిస్తువెల్లే యం 1-10 సెంట్లు X. జే. పల్లంభూములు పై కోర్టువారి యెదుట 1-7-1957 తేదిన పగలు 11 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు వేలంకాబడును. వివరములకు శ్రీకాకుళం సెంట్రల్ నాజరువారి ఆఫీసులోనున్ను - వాది అడ్వకేటుగారి ఆఫీసులోను దొరుకును.

—సి. నరసింహ్మనాయుడు, అడ్వకేటు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.